ప్రజాశక్తి

ఆదివారం అనుబంధం

జనవరి 08, 2017

పెళ్లి ముందు.. తర్వాత...

ENTERED

KSR0213152 C

ఓ లుక్కేశాయ్



ఈ ఏడాది కొత్త చిత్రాలపై ప్రేక్షకులు ఎక్కువ ఆశ పెట్టుకుంటే, అంతకు మించే (ఉంటాయి).......అంటున్నారు నిర్మాతలు. ఎందుకంటే బాహుబలి, ఎంథిరన్ సీక్వెల్స్‌తోపాటు కొన్ని ఆసక్తి రేకెత్తించే చిత్రాలు 2017లో విడుదలకి సిద్ధమవుతున్నాయి. 'రయీస్' చిత్రంలో మాఫియా డాన్ పాత్ర కోసం 'కోల్డ్ ఐడ్' లుక్‌తో వచ్చిన షారుక్‌ఖాన్ టీజర్ ఒకటి ఇప్పటికే అభిమానులని ఆకట్టుకుంది. జాతీయ స్థాయి అవార్డు గ్రహీత రాహుల్ ధోలాకియా 'రయీస్'కు దర్శకత్వం వహించడం, 'డాన్', 'తలాష్' చిత్రాలకి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసిన కె.యు మోహన్ ఈ చిత్రానికి పనిచేయడంతో 'రయీస్' ప్రేక్షకుల్లో ఎక్స్పెక్టేషన్స్‌ని పెంచింది. గతంలో అనురాగ్ కాస్యప్ దర్శకత్వంలో వచ్చిన విలక్షణ కథా చిత్రం 'బర్ఫీ' రన్‌బీర్ కపూర్‌కి హీరోగా మంచి బ్రేక్‌నిచ్చిన చిత్రం. కొత్త సంవత్సరంలో రన్‌బిర్, కత్రీనా కైఫ్ జంటగా అనురాగ్ కాస్యప్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'జగ్గా జాసూస్'. లెస్ మిజరబుల్స్ తరహాలో ఈ చిత్రం కూడా 2017లో మంచి మ్యూజికల్ హిట్‌గా గుర్తుండి పోతుందనే ప్రచారం మొదలైపోయింది. మలయాళ ఫిల్మ్ మేకర్ జయరాజ్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'వీరమ్'. షేక్‌స్పియర్ 'మ్యాక్ బెత్' నాటకం ఆధారంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై అంచనాలున్నాయి. ఇంగ్లీష్, హిందీ, మలయాళ భాషల్లో నిర్మిస్తున్న ఈ త్రిభాషా చిత్రంలో 13వ శతాబ్దపు ఉత్తర మలబార్ యోధుడు చెండు చకావర్ పాత్రలో కనిపించనున్నాడు కునాల్ కపూర్. విభిన్న కథా, కథనాలతో పాటు భారీ బడ్జెట్ చిత్రంగా రికార్డు దక్కించుకున్న చిత్రం ఎంథిరన్. దీనికి మరింత విభిన్నంగా వుండబోతోందట 2.0. ఎంథిరన్ దర్వకుడు శంకర్ దర్శకత్వంలో 400 కోట్ల భారీ బడ్జెట్ తో రూపొం దుతోంది ఎంథిరన్ సీక్వెల్ 2.0. బాలీవుడ్ యాక్షన్ హీరో అక్షయ్ కుమార్ ప్రతినాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రం దీపావళికి విడుదల కానుంది.

ENTERED

బ్యాడ్ బ్యాడ్ డ్రైవర్



విజేత

లింగ వివక్ష రోడ్డెక్కేస్తే ఓ మాట హారన్ కొడుతుంది. అదే ఆడోళ్లు బ్యాడ్ డ్రైవర్లని. వీళ్లకు నిధి తివారీని పరిచయం చేస్తే వారి ఉద్దేశాలు యూ-టర్న్ అవుతాయి. వారి ఘుడీ గాడిలో పడుతుంది. నిధి కూడా బ్యాడ్ డ్రైవరే..! చాలా బ్యాడ్ బ్యాడ్ డ్రైవర్..! ఎంత బ్యాడ్ అంటే ఈ మధ్యే ప్రపంచంలోని అత్యంత శీతల ప్రాంతం ఒయ్మైకాన్‌లో ఐదు వేల కిలోమీటర్లు ఒంటరిగా జీప్ యాత్ర చేసొచ్చింది. ప్రాణాల్ని గడ్డకట్టించే చలి.. గుండెను హడలించే భీకర ధృవపు తోడేళ్లు.. నిమిషాల్లో పూడ్చేసే మంచు జల్లు.. ప్రమాదకర మలుపులు.. ఏది దృఢమైన తలమో ఏది మంచు ఊబో తెలీని పూర్తిగా మంచు కప్పుకున్న తెల్లదనం.. సాయమనే మాటే మూగబోయేంత నిర్మానుష్యం... ఇది సైబీరియాలోని ఒయ్మైకాన్ ప్రాంతంలోని పరిస్థితి. మైనస్ 59 డిగ్రీల కంటే దిగువ ఉష్ణోగ్రతలుండే ఈ ప్రాంతాన్ని 'పోల్ ఆఫ్ కోల్డ్'గా పిలుస్తారు. ఇక్కడ అడుగు పెట్టడమే సాహసికుల జీవితకాల కల. కానీ అక్కడ ఒంటరిగా డ్రైవ్ చేసుకుంటూ వెళితే ఏమనాలి. బ్యాడ్ డ్రైవరే కదా. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ వ్యక్తి అని కూడా అంటున్నారులెండి.

నిధికి సరిగ్గా 11 ఏళ్లుంటాయేమో భూటాన్‌లోని అత్యంత ప్రమాదకర పర్వతాల్లో హైకింగ్ చేసింది. అప్పుడే తల్లి దండ్రులకు అర్థమైంది తమ కూతురు సాహసి అని. ఆ మాటే పేరయ్యేలాగా హై-ఆల్టిట్యూడ్ ప్రాంతాల్లో జీప్ డ్రైవింగ్‌లో దిట్ట అయిపోయింది. వేల అడుగుల లోయల్లో పడేసే ప్రమాదకర పర్వత ఘాట్ రోడ్డుల్లో ఆమె జీప్ ఎన్ని వేల కిలోమీటర్ల సాహసం చేసిందో మీటర్ డిస్కే తెలీదు. సుదూర ప్రాంతాలకు, ఎత్తైన ప్రదేశాలలో జీప్ నడపడంలో ఎంతో నేర్పున్న నిధికి ఇద్దరు పిల్లలు. భర్త ఆర్మీలో ఉద్యోగం చేస్తాడు. పెళ్లయితే తన పేరు మార్చేసుకుంటుందేమో అని సాహసం భయపడింది. కానీ ఆమె అలా ఏం మారలేదు. తొలి బిడ్డ ఇంకా పారాడే వయసుకు రాకుండానే లఢాక్‌లో ట్రెక్ చేసింది. రెండో వాడూ పుట్టాక ఇద్దర్నీ మోసుకుంటూ హిమాలయాల్లో తిరిగేసింది. 2006లో ఘాట్ రోడ్డుల్లో ప్రయాణించేందుకు వీలుగా ఉండే జీప్‌ను తానే సొంతగా అసెంబల్ చేసుకుంది. పాత వాహనాల విడిభాగాల్ని కొని కార్ మెకానిజం పూర్తిగా తెలుసుకుని ఆ జీప్‌ను రూపొందించింది. వారాంతాల్లో పిల్లలతో పాటు స్నేహితుల్ని వెంటేసుకుని ఔట్ డోర్లకు వెళ్లిపోయేది. 2007లో బెంగళూర్ నుంచి లఢాక్‌కు సుదూర కార్ డ్రైవ్ చేసింది. ఈ మధ్యే తన ఇద్దరు స్నేహితులైనా లక్ష్మి గురురాజ్ కపూర్, డా. సౌమ్యా గోపీనాథ్‌లను వెంట తీసుకెళ్లి కారులో ఢిల్లీ నుండి లండన్ వరకు సాహసయాత్ర చేసింది. 97 రోజుల్లో 17 దేశాలకు కలుపుతూ 23,800 కి.మీ. ప్రయాణించారు. యాత్ర మొత్తం కారును నిధినే నడిపింది. ఇది ఆమె కెరీర్‌లో రికార్డు అయింది. కర్ణాటకలోని పడమటి కనుమలలో అత్యంత కఠినమైన స్లో డ్రైవ్ చేసేది. దేశంలోని మారుమూల ప్రాంతాల్లో ట్రెక్కింగ్ చేసింది. కొన్ని పర్వతాలను జీప్ ద్వారా అధిరోహించింది. లఢక్, స్పిటి, ఉత్తరాఖండ్, సిక్కిం, ఈశాన్య భారతదేశం, అలాగే అమెరికా, దక్షిణ ఆఫ్రికా, యూరప్‌లో సాహస యాత్రలు చేసింది.

వణుకు పుట్టేలా...

సుదూరం యాత్ర చేసినా ఇంకా ఏదో వెలితిగా అనిపించింది. అది వెలితి కాదు తన హద్దులు ఏంటో తెలుసుకోవాలనే కాంక్ష అని అర్థం చేసుకుంది. తన శక్తి సామర్థ్యాలను పరీక్షించుకునేందుకు మరో సాహసయాత్ర అది కూడా అంతకు ముందు ఎవరూ చేయలేనిదై ఉండాలని డిసైడైపోయింది. ఇంకా ఏం చేస్తే కాస్త మనసు నెమ్మదిగా ఉంటుందని సాహస యాత్రల వివరాల్ని తరచి చూసింది. అప్పుడే సైబేరియాలోని ఒయ్మైకాన్ గురించి తెలిసింది. భారతీయులెవరూ అటు చూడలేదని ఎవరో చెప్పారు. అంతే ఆ రోజే ఫిక్సయి పోయింది. వెంటనే ఆ శీతల స్థంభాన్ని తాకి రావాలని సంకల్పం తీసుకుంది. ఇప్పటి వరకు చేసిన యాత్రల్లాంటిది కాదు. మిత్రులు కాదు కదా సాయం కూడా తోడు రాదు. ఒంటరిగా వెళితే తిరిగి రావడం గురించి ఆశలు వదిలేసుకోవాలి. ఓ రాత్రి కాదు ఓ పూట కారు ఆ ప్రాంతంలో పనిచేయడం ఆగిపోతే ఇక అంతే. అలాంటిది రెండు వారాలపాటు ప్రయాణమంటే ఆలోచించాల్సిందే. ఆ ఆలోచన వణుకు పుట్టిస్తుంది. కానీ ఈ యాత్రను విజయవంతంగా 13 రోజుల్లో పూర్తి చేసింది. మొత్తం 5 వేల

కిలోమీటర్లు ఒంటరిగా ప్రయాణించింది. ప్రయాణంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. అత్యల్ప ఉష్ణోగ్రతలకు పెట్రోలు గడ్డ కట్టకుండా ఇంజిన్‌ను ఎప్పుడూ రన్నింగ్‌లోనే పెట్టుకునేది నిధి. ఆఫ్-రోడ్ యాత్రలకు అనువుగా ఉండే టయోటా ల్యాండ్ వాహనాన్ని ఎంచుకుంది. ఆ వాహనం ఆ ప్రాంతానికి సరిపోతుందా లేదా అనేది యాత్రకు ముందు రూఢీ కాలేదు. అయినా డేర్ చేసింది. ప్రతిరోజూ పక్కా ప్రణాళికతో ముందుకు సాగేది. సైబెరియా ప్రాంతంలో రోజులో కేవలం 3 గంటలే వెలుతురు ఉంటుంది. మిగతా సమయం చీకట్లోనే ప్రయాణించాలి. రోజుకు 10-12 గంటలు వాహనాన్ని నడిపేది. యకుట్స్క్ నుంచి మగడాన్ వరకు వెళ్లొచ్చింది. ప్రతి సాహస యాత్ర తర్వాత అనుభవాలను, విషయాల్ని పంచుకునేందుకు 'ఉమెన్ బియాండ్ బౌండరీస్' పేరుతో ఫేస్‌బుక్‌లో వేదికను ఏర్పాటు చేసింది. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా సాహస యాత్రల్లోను సత్తా చాటేలా ధైర్యాన్నిస్తోంది.

ప్రత్యేకం..................3

సేంద్రీయ గ్రామం
స్టార్........4

కథ మారింది
నవ్వుల్ పువ్వుల్......... 5

వింత లోకం...........10

ప్రేమ రోగం
సందర్భం............... 11

రైలు యాత్ర.. మార్పు కూత..
కవిత్వమ్................14

రైతు పర్వం

ఇండెక్స్

పెళ్లి
ముందు.. తర్వాత..

అట్టమీది కథ...6

వివరం - 12

పుస్తక జాతర

తెలుసా....................15

ఎత్తుల మారి
కథ 16

దుప్పటి
రుచి......................21

కరకజ్జం
బాల నేస్తాలు.............23

వైల్డ్ టర్కీ
పద వికాసం.....
....24

చీకటిని జయించాడు

చీకటిని జయించిన రాజ్‌దీప్ మన్వాని జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం. ఇలాంటి కథనాలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరం. క్రీస్తు జన్మవృత్తాంతాన్ని వివరిస్తూ అందించిన క్రిస్మస్ ప్రత్యేక కవర్ స్టోరీ బాగుంది. ఏసు మార్గం, పండుగ గురించి వివరం చాలా అద్భుతంగా ఉంది. డిసెంబర్ 25నే ఎందుకు అనేది తెలుసుకున్నాం. క్రిస్మస్ ట్రీలో దాగి ఉన్న ఎన్నెన్నో విషయాలు తెలిశాయి. బాలనేస్తాలు పిల్లల్ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. వనంలో ఊరేగి కలర్ ఫుల్‌గా ఉంది. ఈ వారం స్నేహకు అభినందనలు.

- నీలిమ సబ్బిశెట్టి, తూర్పుగోదావరి జిల్లా

'గ్రేట్ మోడల్' రాజ్‌దీప్

అహ్మదాబాద్‌లో ఓ వ్యాపారి తన కుమార్తె వివాహం సందర్భంగా ఆ ఊళ్లో నిరుపేదలైన 90 కుటుంబాలకు నివాసయోగ్యమైన పక్కా ఇళ్లు నిర్మించి బహుమతిగా అందించడం వ్యాపారి గొప్ప మనసుకి నిదర్శనం. చూపు కోల్పోయినా సంకల్పబలం దృఢంగా వుంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన గొప్ప గురువు, ఉపన్యాసకుడు రాజ్‌దీప్ గురించి చదివి ఆశ్చర్యం నుండి బైటపడలేకపోయాం. పశువైద్యురాలు కొహ్లేర్ ద్వారా... రాజస్థాన్‌లో నేడు ఒంటెలు అనుభవిస్తున్న కష్టం తెలుసుకున్నాం. ఒంటె పాలు ఆరోగ్యానికి ఎన్ని రకాలుగా ఉపకరిస్తుందన్న విషయాలను కూడా 'ఒంటెల అమ్మ' చదివి తెలుసుకోగలిగాం.

- టి. సత్యనారాయణ, విశాఖపట్నం

ఆకట్టుకున్న కథనాలు

25-12-2016 నాటి సంచికలో అట్టమీదికథ ఎన్ని క్రిస్టమస్‌లో సందర్భానుసారంగా ఇచ్చిన క్రిస్టమస్ వేడుకల విశేషాలు ఆకట్టుకున్నాయి. ఎన్నో ఒడిదొడుకులని అధిగమించి ప్రజ్ఞాశీలిగా రూపాంతరం చెందిన విభిన్న ప్రతిభావంతుడు రాజ్ దీప్ మన్వానికి మా జేజేలు. 'అవర్ లేడీ ఆఫ్ ది క్యామిల్'గా గుర్తింపు తెచ్చుకున్న కొహ్లేర్ రాజస్థాన్ ఒంటెల కోసం ఎంత కృషి చేసిందో 'ఒంటెల అమ్మ' ద్వారా తెలుకోగలిగాం. సిగరెట్, మందు లేని క్లీన్ ప్రతినాయకుడిగా అరవింద స్వామి తన సత్తా చాటడం విశేషం. 'ఎదసవ్వడి' కథాకర్తకు అభినందనలు. పేదవారికి ఇళ్లు నిర్మించి ఒక మంచి పనికి శ్రీకారం చుట్టిన అజయ్ మనోత్ దొడ్డ మనసు భావితరాలకు ఆదర్శవంతం. 'విజేత' శీర్షిక కూడా స్ఫూర్తివంతంగా వుంది.

- నేమాన సుభాష్ చంద్రబోస్, విశాఖపట్నం

ఎన్ని క్రిస్టమస్‌లో..

రాజ్‌దీప్ మన్వాని చీకటిని జయించాడు. ఇలాంటి వారికి ప్రభుత్వం చేయూతనిస్తే మంచి ఫలితాలు సాధిస్తారు. జంతువుల విచిత్ర రూపాలు బాగున్నాయి. అంతరించి పోతున్న ఒంటెల రక్షణకు పోరాటం చేసిన 'ఒంటెల అమ్మ'కు అభినందనలు. వెరయిటీ హీరో అరవింద స్వామి విశేషాలు, పిల్లల ఆనందాల క్రిస్మస్ ఎన్ని క్రిస్టమస్‌లో బాగున్నాయి. మనిషి చేయలేని పనంటూ ఏమీ లేదు అనటానికి ప్రతీకగా నిలిచింది వీల్ చెయిర్‌లో పర్వతమెక్కించి.. లైవైచి అందుకే విజేతగా నిలిచాడు. ఓ పెళ్లి తొంభై ఇళ్లు ద్వారా మానవత్వం వెల్లివిరిసింది. శిఖర యాత్ర అనేది స్వీయ అనుభవం.

- లక్ష్మణ్, విజయవాడ

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com

సేంద్రీయ గ్రామం

తినే తిండి, తాగే నీరు, పీల్చే గాలి అంతా కలుషితమే. ఎటు చూసినా ట్రాఫిక్ రద్దీ... ఊపిరి సలుపుకోలేని కాలుష్యంతో విసిగిపోయి ప్రకృతిబాట పట్టాడు ఓ వ్యక్తి. కుటుంబంతో సహా అడవిలో జీవిస్తూ తను నిర్మించిన సేంద్రీయ గ్రామానికి మొదటి వాస్తవ్యులయ్యారు. ప్రకృతిహితంగా ఎలా జీవించాలనే ప్రశ్నను వేలాది మెదళ్లలో కదిలించి అటవీ గ్రామంలో విశ్రాంతంగా పచార్లు చేస్తున్నాడు కేరళకు చెందిన మోహన్ చవారా.

కేరళలోని పాలక్కాడ్ జిల్లాకు చెందిన మోహన్ చవారా వృత్తి రీత్యా శిల్పకారుడు. ఆయన భార్య రుక్మిణీ నర్సింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్. వీరికి 18 ఏళ్ల సూర్య, 11 ఏళ్ల శ్రేయా అనే కూతుళ్లున్నారు. ప్రకృతి ప్రేమికుడైన మోహన్‌కు ఎప్పటికైనా పచ్చదనంతో కూడిన ప్రదేశంలో నివసించాలనేది కల. తన వృత్తిలో ఆదాయం బాగున్నా ఏదో తెలియని దిగులు వెంటాడుతుండేది. ఎటుచూసినా కాలుష్యం విస్తరించడంతో శరీరం రోగాలకు నిలయం కావడం తనకు నచ్చలేదు. ప్రకృతి ఒడిలో ఆరోగ్యకరమైన కొత్త జీవితాన్ని ప్రారంభించాలనుకున్నాడు. కేరళలోని అనేక ప్రాంతాలు తిరిగి 2013 నాటికి కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో మన్ననూర్ రైల్వే స్టేషన్‌కు కూత వేటు దూరంలోనున్న ప్రాంతాన్ని ఎంచుకున్నాడు. అక్కడ 2.5 ఎకరాల భూమిని కొనుగోలు చేశాడు. అప్పటి వరకూ ఆ భూమిలో రబ్బరు చెట్ల పెంపకం ఉండేది. రబ్బర్ పరిశ్రమకు కూడా కేంద్రం ఆ ప్రాంతం. దీని వల్ల ప్రకృతికున్న ప్రమాదాన్ని స్థానికులకి వివరించి ఆ స్థలాన్ని తనకిస్తే ఒక అద్భుతమైన సేంద్రీయ గ్రామాన్ని నిర్మిస్తానని నచ్చజెప్పాడు. తన ఆలోచన నచ్చిన మరో 14 కుటుంబాలు అక్కడికి వలస వచ్చి సేంద్రీయ గ్రామంలో భాగస్వాములయ్యారు. వీరందరూ కలిసి అక్కడున్న రబ్బరు చెట్లను తొలగించారు. అందులో కొంత భూమిని వ్యవసాయానికి అనుకూలంగా చదును చేశారు. ముందుగా చవారా ఉండటానికి వెదురు బొంగులతో, బురదమట్టితో రెండు అంతస్తుల చిన్నపాటి అందమైన ఇంటిని తయారు చేసుకున్నారు. ఇంటి గోడకు తనకిష్టమైన నెమలి బొమ్మను వేశాడు. ఇంటి ముందు సెలయేరు, పక్కనే వాగుని ఏర్పాటు చేసుకున్నాడు. చదును చేసిన భూమిలో పండ్ల మొక్కలను, కూరగాయ తోటలను వేశారు. అంతేగాక పప్పు ధాన్యాలను కూడా వేశారు. పాడిపశువుల కోసం కొట్టాంను ఏర్పాటు చేశారు. అక్కడున్న అన్ని కుటుంబాల వారు కలిసి భూమిని వ్యవసాయ భూమిగా మార్చి ఆధునిక పద్ధతులతో సేంద్రీయ వ్యవసాయం చేసి అనేక పంటలు వేశారు. కొందరు దుక్కి దున్నడం, కొందరు పశువులను పెంచడం, కొందరు వంటలు చేయడం వంటి పనులతో పనిని విభజించుకున్నారు. పొగ కాలుష్యంతో ప్రకృతి పాడవకుండా వీరందరికీ కలిపి ఒకే పొయ్యిలో వంట చేసేవారు. అరటి ఆకులలో సహపంక్తి భోజనాలు చేస్తారు. మూడేళ్ల తరువాత వారి కష్టం ఫలించి పంట బాగా పండింది.

నిర్ణయం వెనుక

చవారా చిన్న కూతురు శ్రేయా డైస్లెక్సియా బాధితురాలు. స్కూలుకి వెళ్లినా టీచర్స్ చెప్పేది తనకు అర్థమయ్యేది కాదు, తను చెప్పేది టీచర్స్‌కి అర్థమయ్యేది కాదు. వీటన్నింటికీ కారణం పట్టణంలోని కాలుష్యం, మందులతో పండిన ఆహారం అని గ్రహించిన చవారాకు ఆర్గానిక్ గ్రామమే సరైనదనిపించి ఈ నిర్ణయానికొచ్చాడు. అక్కడికి వచ్చినప్పటి నుంచి శ్రేయా కూడా తన తల్లిదండ్రులు చేసే వ్యవసాయం, ఇళ్ళు కట్టడం, మొక్కలు నాటడం వంటి పనుల్లో సాయపడేది. సెలయేరు దగ్గర ఆటలు, పాటలతో ప్రస్తుతం ఎంతో ఆనందంగా గడుపుతోంది. ప్రకృతే తనకు మంచి ఔషధంలా పనిచేసింది. చవారా పెద్ద కూతురు సూర్య తల్లిదండ్రులతోపాటు అడవి బాట పట్టడంతో తన చదువు 8వ తరగతితోనే అప్పుడు బ్రేక్ పడింది. ప్రస్తుతం తన చదువును కొనసాగిస్తోంది. నాన్న ద్వారా శిల్ప కళా నైపుణ్యంలో ప్రావీణ్యాన్ని సంపాదించారు సూర్య, శ్రేయా. అక్కచెల్లెల్లిద్దరూ బోమ్మలను మట్టి గోడలపై వేస్తున్నారు. అక్కడ ఒక స్కూలుని నిర్మిం చుకుని వారిలో వారే చదువు చెప్పుకొంటున్నారు. అందులో చేతి పనివృత్తులు, తోటల పెంపకంలో మెలకుల గురించి చెప్పేవారు. 3 సంవత్సరాల తరువాత ఆ ప్రాంతమంతా ఒక అందమైన ప్రకృతి ప్రదేశంలా మారడంతో పర్యాటకుల తాకిడి పెరిగింది. అక్కడికి వెళ్లిన ప్రతి ఒక్కరికీ సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండిన ఉత్పత్తులతోనే వండి పెట్టేవారు. ప్రస్తుతం పర్యాటకుల కోసం అతిథి గృహాన్ని నిర్మించాలనే ఆలోచనలో ఉన్నారు. పండిన సేంద్రీయ ఆహారాన్ని ప్యాకింగ్ చేసి పట్టణాలకి పంపిణీ చేస్తూ తమ ఆదాయ మార్గాన్ని పెంచుకుంటున్నారు. చవారాను ఆదర్శంగా తీసుకుని మరెందరో ప్రకృతి ప్రేమికులు తయారు కావాలని ఆశిద్దాం.

- కుమారి

సినిమాలు చూస్తూ చాలామంది పెరుగుతారు. అభిమాన కథానాయకుడిని మోస్తూ పెరుగుతారు. సుధీర్‌కు కూడా సూపర్‌స్టార్ కృష్ణ అంటే పిచ్చి అభిమానం. నటుడనే మాటేమో గానీ బ్యాడ్మింటన్‌లో సత్తా చాటాడు. ఇంతలో అనుకోకుండా ఇష్టమైన హీరోకి అల్లుడయ్యాడు. ఆ తర్వాత కథ మారిపోయింది. టాలీవుడ్‌కు టాలెంట్ ఉన్న మరో హీరో దొరికాడు. నటనతోనే కాదు మార్షల్ ఆర్ట్స్‌తోనూ ఆకట్టుకున్నాడు. అలా బాలీవుడ్ ఆఫర్లు వచ్చేశాయి. స్మార్ట్ హీరో నుండి యాక్షన్ విలన్ వరకు పాత్రలు ఎత్తేశాయి.



కథ మారింది

▶ సుధీర్ బాబు 1979లో విజయవాడలో పుట్టాడు. తండ్రి పోసాని నాగేశ్వరరావు, తల్లి పోసాని రాణి. అక్క కరుణ.

▶ సుధీర్ హైస్కూల్ చదువును విజయవాడ సిద్దార్థ పబ్లిక్ స్కూల్, డిగ్రీని హైదరాబాద్ మహర్షి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఇంజినీరింగ్‌ను పూర్తి చేశాడు.

▶ సుధీర్ తల్లి బాడ్మింటన్ క్రీడాకారిణి కావడంతో తొలుత అటువైపుగా కెరీర్ అడుగులు పడ్డాయి. 11 ఏళ్లకే శాయ్ శిక్షణకు ఎంపికయ్యాడు.

▶ మొదట్లో నేషనల్ స్కూల్ గేమ్స్‌లో రన్నరప్, జూనియర్ బాడ్మింటన్‌లో ప్రపంచ కప్‌ను గెలుచుకున్నాడు.



▶ సుధీర్ పుల్లెల గోపీచంద్‌తో కలిసి డబుల్స్‌లో భాగస్వామిగా ఆడాడు. ప్రకాష్ పదుకొనే దగ్గర శిక్షణ పొందాడు.

▶ ఈ నేపథ్యంతోనే ప్రస్తుతం పుల్లెల గోపీచంద్ బయోపిక్ తీస్తున్నాడు. దీనికి దర్శకుడిగా జాతీయ అవార్డు గ్రహీత అయిన ప్రవీణ్ సత్తార్‌ను ఎంచుకున్నారు. నిర్మాత అభిషేక్ నమా.

▶ తల్లిదండ్రులు చదువుపై దృష్టి పెట్టమనడంతో బాడ్మింటన్ ఆడటం ఆపేసిన సుధీర్ మోడల్‌గా, నటుడిగా రాణిస్తున్నాడు.

▶ సుధీర్‌కు 2006లో సూపర్ స్టార్ కృష్ణ చిన్న కూతురు ప్రియదర్శినీతో వివాహం అయింది.

▶ తనకు సినిమాల్లో నటించడం ఇష్టమని తెలుసుకున్న ప్రియదర్శిని ప్రోత్సహించింది.

▶ పద్మాలయ స్టూడియోలో మహేష్ బాబు కోసం నిర్మించిన బ్లాక్‌లోనే ఆరు నెలలు శిక్షణ పొందాడు. తను చేసిన చిన్న షో రీల్‌ను మొదటగా నమ్రతకు చూపించాడు.

▶ నమ్రత షో రీల్‌ను మహేష్‌బాబుకు పంపగా అది మహేష్‌ను ఎంతగానో ఆకట్టుకుంది.

▶ 'ఏ మాయ చేశావే' నిర్మాత మంజుల ద్వారా తెలుగు తెరపై అరంగేట్రం చేశాడు. దీనిలో సమంత బ్రదర్‌గా నటించాడు. ఈ చిత్రానికి గౌతమ్ మీనన్ దర్శకత్వం వహించారు.

▶ తాతినేని సత్య దర్శకత్వం వహించిన 'శివ మనసులో శృతి' (ఎస్ఎమ్ఎస్) అనే రొమాంటిక్ సినిమాతో హీరోగా మారాడు. ఇది శివ మనసులో శక్తి అనే తమిళ సినిమా రీమేక్.

▶ హీరోగా రెండో చిత్రం 2013లో మారుతీ దర్శకత్వంలోని 'ప్రేమ కథా చిత్రమ్'. ఇది సుధీర్‌కు బ్రేక్‌నిచ్చింది. బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలచింది.

▶ ఆ తర్వాత 'వాడు మగాడ్రా బుజ్జీ' (2013), 'దొంగాట', 'కృష్ణమ్మ కలిపింది ఇద్దరినీ', 'మోసగాళ్లకు మోసగాడు' (2015), 'శ్రీశ్రీ' (2016), 'భలే మంచి రోజు' చిత్రాలు చేశాడు.

▶ గతేడాదే హిందీ చిత్రం 'భాగీ'తో బాలీవుడ్‌లో రంగప్రవేశం చేశాడు.

▶ ఈ సినిమా యుద్ధ కళల ఆధారంగా తీసిన యాక్షన్ చిత్రం. దీనిలో విలన్ పాత్రలో అద్భుతమైన నటనను ప్రదర్శించి హిందీ ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాడు.

▶ సుధీర్ జాకీచాన్‌కు పెద్ద వీరాభిమాని. ఆయనను ప్రేరణగా తీసుకుని 'భాగీ'లో తనే స్వయంగా స్టంటులు చేశాడు.

▶ యూట్యూబ్‌లో సొంత ఛానెల్‌ను ఏర్పాటు చేసి మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శనల్ని పెట్టాడు. అవి చూసిన భాగీ నిర్మాతలు సుధీర్‌ను కలిసి ప్రధాన ప్రతి నాయకుని పాత్రకు తీసుకున్నారు.

▶ కృష్ణ నటించిన అల్లూరి సీతారామరాజు, మహేష్ నటించిన ఒక్కడు చిత్రాలంటే సుధీర్‌కు చాలా ఇష్టం.

నవ్వుల్ - పువ్వుల్

నువ్వా -నేనా

సుబ్బారావు : బాబూ ఒక కూల్ డ్రింక్ తీసుకు రా..

వెంగళప్ప : పెప్సీనా ఫ్రూటా

సుబ్బారావు : పెప్సీ

వెంగళప్ప : ప్లాస్టిక్ బాటిల్‌లోనా గ్లాస్ బాటిలా...

సుబ్బారావు : ప్లాస్టిక్

వెం : చిన్నదా పెద్దదా

సు : వద్దు లేరా బాబూ.... కొన్ని నీళ్లు తీసుకురా చాలు

వెం : మామూలు వాటరా మినరల్ వాటరా

సు : మామూలే

వెం : చల్లగానా వేడిగానా

సు: ఒరేయ్..... వెళ్లిపో ముందు లేకపోతే కొడతాను

వెం: చెప్పుతోనా కర్రతోనా

సు: చంపకురా నన్ను జంతువులా దాపురించావ్!

వెం: కుక్కలానా కోతిలానా

సు: నా ముందు నుండి వెళ్లిపో.............

వెం : మెల్లిగానా ఫాస్ట్ గానా

సు : ఒక్కనిమిషం ఇక్కడుంటే నా చేతిలో చస్తావ్....

వెం : కత్తితోనా గన్నుతోనా

సు : కత్తితో

వెం : బాగా హింసిచ్చి చంపుతారా డైరెక్ట్‌గా చంపుతారా

సు : ఒరేయ్ నాకు బిపి పెరుగుతోంది ఇక్కడ

వెం : డాక్టర్‌ని పిలవమంటారా మీరే డాక్టర్ దగ్గరకి వెళతారా

సుబ్బారావు మూర్ఛపోయాడు

వెంగళప్ప : పాపం అలిగినట్టున్నాడు అనుకుంటూ వెళ్లిపోయాడు

స్వయం కృషి

బబ్లు : నేను ఈ రోజు 30 రూపాయలు సంపాదించా తెలుసా......

బంటి : ఎలా?

బబ్లు : పాటపాడతానంటేనూ మా మావయ్య పది రూపాయలిచ్చాడు.

బంటి : మిగిలిన ఇరవై రూపాయలూ....???

బబ్లు : ఆ పాట ఆపమని... ఇచ్చాడు

కిసుక్కు

టీచర్ : చంటి దొంగా పోలీస్ బొమ్మ గీయమన్నా కదా ..... ఇందులో ఒక్క పోలీస్ బొమ్మే వుందేంటి??

చంటి : పోలీస్‌ని చూడగానే దొంగ పారిపోయాడు టీచర్!

భార్య: సాయంత్రం త్వరగా రండి...

భర్త: ఏ....ఏంటి స్పెషల్

భార్య : ఏం లేదు సాయంత్రం పకోడీలు వేస్తున్నా ....వేడి వేడిగా తింటారని.

భర్త : అప్పటికి వేడిగా ఎలా ఉంటాయ్..?

బయట తిండి

రమేష్: సమోసా లోపలిది తిని బయటిది పారేస్తున్నావెందుకు?

వెంగళప్ప : డాక్టర్ బయట ఆహారం తినొద్దని చెప్పారు. అందుకే.....

రమేష్ : ఆ.........

- నా కార్టూన్

వి. రామకృష్ణ, విజయవాడ

కిసుక్కు సిత్రం



ఏటీయంకి నన్నూ తీసుకెళ్తారా...

అట్టమీది కథ

పెళ్లి ముందు.. తర్వాత..

తెలుగు లోగిళ్లలో పెళ్లి సందడి ఒక సంబరం. ప్రతి వ్యక్తి జీవితంలో పెళ్లి ఒక మరపురాని ఘట్టం. రెండు జీవితాలను ముడివేసే బంధం.'తల మీద చెయ్యివేసి ఒట్టు పెట్టినా... తాళిబొట్టు మెడను కట్టి బొట్టు పెట్టినా..' అని ఒకరంటే... 'పుత్తడి బొమ్మకు పుస్తెలు కడుతూ పురుషుడి మునివేళ్లు... పచ్చని మెడపై వెచ్చగ రాసెను చిలిపి రహస్యాలు..' అని మరో కవి చమత్కరిస్తాడు. వివాహ విశిష్టత గురించి అనుభూతులు, అనుభవాలను రంగరించి ఇలా కొందరు కవిత్వీకరిస్తే... 'వద్దురా సోదరా పెళ్ళంటె నూరేళ్ల మంటరా..' అనేవాళ్లు ఇప్పుడెక్కువయ్యారు. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, ఏవేవో అభిప్రాయాలకు, అభిరుచులకూ అలవాటుపడ్డ రెండు జీవితాలను కలిపేది పెళ్లి. అయితే... పెళ్లి గురించి కలలు కంటూ ఊహల్లో తేలిపోయే రోజులు పోయాయి. నేటి యువతరం పెళ్లికాని ప్రసాదుల్లా, కళ్యాణుల్లా మిగిలిపోవ డానికైనా ఇష్టపడుతున్నారు తప్ప.. పెళ్లి మాటే ఎత్తడం లేదు. 'షాదీ మాటే వద్దు గురూ... సోలో బతుకే సో బెటరు!' అంటున్నారు. పెళ్లి.. పిల్లలు.. వంటి బాదర బందీకి దూరంగా ఉండేందుకే ఇష్టపడుతున్నారు. తప్పనిసరై పెళ్లి చేసుకున్నా... పిల్లా పీచు అప్పుడే వద్దనుకుని బతికేయటం, అదీ కాదంటే..... ఇప్పటి సరికొత్త ట్రెండ్ 'సహజీవనం' (లివింగ్ టుగెదర్)తో కలసి ఉంటున్నారు. వారానికో, నెలకో ఓ డేటింగ్‌తో సరిపెట్టుకుంటున్నారు. ఈ నయా బంధాల్లోనూ విపరీతమైన ఒత్తిడికి గురవుతున్నారు. ఇలా పెళ్లి ముందూ తర్వాతా నవతరం ఒత్తిళ్లెన్నో.. పెళ్లి మీద ఉద్దేశాలెన్నో..! ఇదే ఈ వారం అట్టమీది కథాంశం.

- రాజాబాబు కంచర్ల

9490099231

సురేష్‌కు తండ్రి నుంచి ఫోన్ వచ్చింది. 'ఆదివారం ఊరొచ్చేయ్ పెళ్లి సంబంధం చూశాం. వచ్చాక వివరంగా మాట్లాడుకుందామని'. ఆ మాటతోనే జీవితం స్తంభించిపోయినంత పనైంది సురేష్‌కు. తలనొప్పికి మాత్రేసుకున్నా ఆలోచనలకు మూత పడటంలేదు. బుర్రంతా ఉడికిపోతున్న ప్రెషర్ కుక్కర్‌లా కాదు కాసేపట్లో పేలిపోయే థర్మల్ విద్యుత్ బాయిలర్‌గా ఉంది. పెళ్లి మాటెత్తితే ఎందుకంత ఒత్తిడికి లోనవుతున్నాడు. నాలుగేళ్లు సిటీలో తిష్టేస్తే దొరక్క దొరక్క ఓ చిరుద్యోగం దొరికింది. తన ఎంబీయే కన్నా మరిన్ని డిప్లొమా తోకలున్న విద్యాధికులు పోటీలో ఉన్నారు. ట్రైనింగ్ పీరియెడ్ అయ్యాక కుర్చీలో కాస్త స్థిమితంగా కూర్చుండేది లేనిది తేలిపోతుంది. పేరుకే ప్రొబేషనరీనే కానీ డబుల్ షిఫ్టులంత పని భారం. తలలు పండాల్సినంత ప్రాజెక్ట్ ప్రాధాన్యం. అకస్మాత్తుగా ఇప్పుడు పెళ్లంటే. 'ఇదొక్కటేనా సమస్య. మేం చూసుకుంటామ్‌లే' అన్న భరోసా తల్లిదండ్రులు ఇచ్చే ముందు ఇప్పటి జెనరేషన్ సమస్యలు మరిన్ని ఉన్నాయనే విషయం తెలుసుకోవాలి. అవును ఇవీ పక్కాగా నేటితరం కొత్త సమస్యలే. ఒత్తిడి వలయంలోకి ఒకదాని తర్వాత ఒకటి.. కుదిరితే విడతలుగా లేకుంటే మొత్తం మూకుమ్మడిగా తోసేస్తున్నాయి. సురేష్ అతడి స్నేహితుడు ఇంటర్ నుంచి పీజీ వరకు కలసి చదువుకున్నారు. వారి స్నేహాల్లో బాగా వికసించిన అంశాల్లో ఒకటి స్వయంఉపాధి... ఆ తర్వాత ఓ సాహస యాత్ర... ఆ తర్వాత ఆ తర్వాత అంటూ ఓ పెద్ద బకెట్ లిస్ట్ తయారైంది. వీరు 20ల్లో మనసు పెట్టుకున్న ఈ అంశాలన్నిటికీ పెళ్లి అడ్డు. 30ల్లోకి వచ్చినా లిస్ట్ మధ్య వరకు తుంచలేరు. ఈలోగా నాలుగైదు రిలేషన్స్‌లో మునిగీ తేలీ దెబ్బతిని ఉన్న హృదయాలు. షార్ట్ టైమ్ రిలేషన్‌లోనే నాలుగు రోజులు అర్థవంతంగా లేనపుడు జీవితాంతం ఒకే బంధమంటే జీవితం ఆగిపోదు మరి. ఒత్తిడి పెరిగిపోదు మరీ. ఇలాంటి సురేష్‌లు ప్రతి బ్యాచిలర్ రూమ్‌లో బ్యాచ్‌లు బ్యాచ్‌లు కనిపిస్తున్నారు.

రేఖ ఇప్పటికీ పది పదిహేను మ్యాట్రిమోనీలు, వందా, నూటరివై ప్రొఫైల్స్, పాతికా ముప్పై పెళ్లి చూపులు కానించినా ఒక్కడూ ఆనలేదు. ఆ అమ్మాయిది సోల్‌మేట్ వెదుకులాట సమస్య. సిల్లీగా

అనిపిస్తున్నా ఆమె తపన వెనుక బోలెడంత ఒత్తిడి పనిచేస్తోంది. తన కొలీగ్ సంబంధం విఫలం కావడం, ప్రతిదీ షేర్ చేసుకోవడంతో భయం బీజం పడింది. అయినా చిన్నప్పటి నుంచి తన గాళ్ గ్యాంగ్‌లో తారాస్థాయి పోటీ నడుస్తుండేది. చదువులో మంచి మార్కుల దగ్గరే అది ఆగిపోలేదు. ప్రేమికుడు... జీవిత భాగస్వామి వరకు వెళ్లిపోయింది. అదేకాదు ఆమెకంటూ కొన్ని వ్యక్తిగత లక్ష్యాలున్నాయి. వాటిని కాబోయేవాడు అర్థం చేసుకుని అండవుతాడా అనే ప్రశ్న నిద్దురపట్టనీయడం లేదు. సంబంధాల్ని దాటేస్తుంటే మరో రకంగా అనుకుంటారనే ఒత్తిడి.. పోనీ ధైర్యం చేసి ఓకే చెబుదామంటే ఇన్నాళ్ల శ్రమంతా వ్యర్థమైపోతుందేమో అనే ఒత్తిడి. ఉద్యోగం మానేయలేనంత ఇష్టం వృత్తిపై... అబ్బాయి ఊరిలో ఆ ఉద్యోగం దొరుకుతుందా అనే సందేహం.. ఎటూ తేల్చుకోలేక ఒత్తిడి. ఇలాంటి రేఖలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నారు ప్రతి ఇంట్లోను. ఇది పెళ్లికి ముందు ఒత్తిడి.

విద్యా, శంకర్‌లకు ఈ మధ్యే పెళ్లయింది. కొత్త కాపురం కష్టాలు అప్పుడే చుట్టు ముట్టేశాయి. పట్టుమని పది రోజులు కూడా లేని పెళ్లి సెలవులు. ఈలోగా కొండలా పేరుకుపోయే జాబ్‌వర్క్‌లు. లేట్ కమింగ్‌లు, ఆఫీస్‌లో చీవాట్లు, ఆలస్యంగా ఇళ్లకు... వారాంతాల్లోను కనీసం నేనిదని జీవిత భాగస్వామితో మాట్లాడుకోలేని పరిస్థితులు. పెళ్లి తర్వాత ఒత్తిళ్లు కలేసుకుని కుదిపేస్తాయి. అందుకే

ఎందుకు ఆలస్యం..?

ప్రపంచీకరణ ప్రభావంతో జీవన విధానంలోనూ వేగం పెరిగింది. ఆ పరుగెడుతున్న కాలాన్ని అందుకోవాలంటే... కాలంతోపాటు మనమూ పరుగెత్తాల్సిందే. దీంతో జీవితం ఉరుకులు పరుగులమయంగా మారింది. చిన్నతనం నుంచి... పెద్ద చదువు చదవాలి... పెద్ద ఉద్యోగం చెయ్యాలి.... బాగా డబ్బు సంపాదించాలి అన్న కోరికలు మనసులో బలంగా నాటుకుపోవడం దీనికి కారణం. దీనిలో తల్లిదండ్రుల పాత్ర గణనీయమైనదే. చదువు తర్వాత... ఉద్యోగంలో నెట్టుకు రావాలంటే లక్ష్యాలను చేరుకోవాల్సిందే. ఇందు కోసం కాలంతో పోటీ పడాలి. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఉద్యోగానికి ముప్పు తప్పదు. దీంతో వత్తి, ఉద్యోగాల్లో ప్రతి ఒక్కరూ ఒత్తిడికి గురవుతున్నారు. తదనుగుణంగా జీవన శైలిలోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావడం కోసం ఉదయం లేవడం మొదలు అర్ధరాత్రి నిద్రపోయే వరకు కుస్తీ పడుతున్నారు. ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ల ముందు గంటల తరబడి కూర్చుంటున్నారు. ఇంటికి చేరాక ఫేస్‌బుక్, వాట్సాప్ చాటింగ్‌ల్లో మునిగి తేలుతున్నారు. 'ఈ ప్రపంచంలో ఏ వ్యక్తీ, ఏ వస్తువూ, ఏ సంఘటనా మీకు ఆనందం కలిగించవు. అవి మీరు అనుభవించినప్పుడే ఆనందం' అంటాడు అబ్రహాం లింకన్.

పెళ్లి అనే మాట కు ము నుపు మరెన్నో ప్రయ త్నిస్తున్నారు. అక్కడా అంతా చిక్కులే ఉండటంతో వదిలేస్తు న్నారు. వాటి ప్రభావాల్ని పెళ్లి జీవితంలోకి తెలీకుం డానే తెచ్చేసుకుని ఒత్తిడికి గురవుతున్నారు.



ముందు గొయ్యి..!

- ◆ మంచి ఉద్యోగం సంపాదించాలని, జీవితంలో స్థిరపడాలనే కాంక్ష
- ◆ పెళ్లితో వచ్చే బాధ్యతలంటే భయం
- ◆ నేటి పరిస్థితుల్లో వత్తిడి–పెళ్లి మధ్య సమన్వయం చేసుకోలేమనే ఆందోళన
- ◆ స్టేటస్ పెంచుకోవాలనే కలలు
- ◆ సరిపోని సంపాదనతో భార్యాభర్తలిద్దరూ కష్టపడితేగానీ గడవని పరిస్థితులు
- ◆ మహిళల ఆర్థిక స్వాతంత్రం... స్వేచ్ఛా పరిణితిని సహించలేకపోవడం
- ◆ విడాకుల ప్రభావం
- ◆ పెళ్లి తర్వాత చాలా విషయాల్లో రాజీ పడాల్సొస్తుందనే ఆలోచన
- ◆ జీవితం మీద ఆధిపత్యం, నియంత్రణ వేరొకరి చేతుల్లోకి వెళ్లిపోతాయనే సందేహం
- ◆ ఒంటరి జీవితానికి అలవాటు పడటం
- ◆ వివాహ వ్యవస్థపై నమ్మకం లేకపోవడం

ఇలా రకరకాల విషయాలు ఒత్తిడిని పెంచేస్తున్నాయి.

యువత లైఫ్ ఛాయిసెస్

పెళ్లికి సంబంధించి ఆశ్చర్యకరమైన వివరాలు బయటకు వచ్చాయి. చదువు.. ఉద్యోగం.. పెళ్లి... విషయాల్లో మొదటి రెండిటికే ప్రాధాన్యత ఇస్తున్న యువతీ యువకులు మూడోదాన్ని పక్కన పెట్టి, నాలుగో అంశాన్ని ముందుకు తెస్తున్నారు. అదే... కెరీర్. చదువుకోవడం, మంచి ఉద్యోగం సంపాదించడం... ఆపై స్థిరపడటం. అంతే తప్ప ఎక్కువ శాతం మంది పెళ్లి మాట ఎత్తకుండా బతుకు బండి లాగించేస్తున్నారట. ఇటీవలి కాలంలో ఎక్కువ మంది యువతీయువకులు సహజీవనం (లివ్ ఇన్ రిలేషన్) పట్ల మొగ్గు చూపుతున్నట్టుగా అనేక సర్వేలు చెబుతున్నాయి. అయితే... 80 శాతం మంది తల్లిదండ్రులు తమ బిడ్డలు సహజీవనం చేస్తామంటే అంగీకరించకపోగా, దీన్ని బలహీనతగా భావించి బాధపడుతున్నారు. నీల్సన్.. ఇండికస్ ఎనాలిటిక్స్ చేసిన తాజా అధ్యయనంలో అనేక ఆసక్తికర

అంశాలు వెలుగులోకి వచ్చాయి. దేశంలో ఇలా చిత్రమైన ట్రెండ్‌లో తెలుగోళ్లు మొదటి స్థానంలో ఉంటే లక్షదీప్‌లో అతి తక్కువగా ఉన్నారట. ఈ తరహా జీవనం రాబోయే రోజుల్లో సామాజిక సమస్యలకు కారణమయ్యే అవకాశం వుందని, సహజీవనంతో ఈ ట్రెండ్ కూడా పాతబడిపోతుందని, ఇప్పటికిప్పుడే కాకున్నా పది పదిహేనేళ్ళ తర్వాత దీని ప్రభావం సమాజంపై తీవ్రంగా కనిపిస్తుందని పరిశీలకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ఓ వయసు వచ్చేసరికి పిల్లలకు

క్వాలిఫైయింగ్ కష్టాలు

పెళ్లిళ్లు చేసేవారు. 18-20 ఏళ్లు వచ్చాయంటే చాలు... 'పెళ్లి కళ వచ్చేసిందే బాలా' అంటూ యుగళ గీతాలు ఆలపించేవారు. ఇప్పుడు ఆ ట్రెండ్ మారింది. యువత ఆలోచనా ధోరణిలో మార్పు వచ్చింది. ఉద్యోగాల్లో ఒత్తిడి, జీవితంలో స్థిరపడాలన్న కోరిక... పెళ్లి గురించి ఆలోచించే తీరిక లేకుండా చేస్తోంది. ఏ అమెరికానో వెళ్లాలి. ఏ సాఫ్ట్‌వేర్ ఉద్యోగమో చెయ్యాలనే తపన యువతలో పెరుగుతోంది. అబ్బాయి అమెరికా వెళ్లాలి, డాలర్లు సంపాదించాలి అనే కోరిక తల్లిదండ్రుల్లో కూడా ప్రబలంగానే వుంటోంది. ఆడపిల్ల తల్లిదండ్రులు సైతం అలాంటి సంబంధాల వైపే మొగ్గు చూపుతున్నారు. అబ్బాయి ఆర్థిక స్థితి ఏమిటి? మైక్రోసాఫ్టా? గూగులా? శాలరీ ప్యాకేజీ ఏమిటీ? వీసా స్టేటస్ ఏమిటీ? ఉద్యోగం పర్మినెంటా? కాంట్రాక్ట్ పద్ధతిలోనా? హెచ్1 వ్యాలిడిటీ ఎంతకాలం వుంది? గ్రీన్ కార్డ్‌కి అప్లయ్ చేశాడా? లేదా? వంటివన్నీ పెద్దలు చూస్తుంటే, అబ్బాయి ఏం చదివాడు? ఇంకా అదనపు క్వాలిఫికేషన్స్ ఏమున్నాయి? ఇత్యాది విషయాలన్నీ అమ్మాయిలు చూస్తున్నారు. అదేమంటే... ఇవాళ, రేపు కంపెనీల పరిస్థితి అంత బాగోలేదు. ఉద్యోగం ఉంటుందో ఊడుతుందో తెలియదు. అందుకే ముందు జాగ్రత్త అంటున్నారు. ముఖ్యంగా అబ్బాయిలపై ఈ ప్రభావం చాలా ఎక్కువగా వుంటోంది. చివరకి ఒక్కటే లక్ష్యంగా మిగులుతోంది. స్థిరపడాలి... అంతే. దీనికోసం రేయింబవళ్లు కష్టపడి పని చేయడం. కాలంతో పోటీపడి పరుగెత్తడం దినచర్యగా మారిపోతోంది. ఈ క్రమంలో ఏం తింటు న్నారు... ఏం తాగు తున్నారు అనేది పక్కనబెడితే... వయస్సు దాటిపోతోందనే గమనింపు కూడా పట్టకుండా పోతోంది. నిత్యం టెన్షన్... టెన్షన్... టెన్షన్... అదే జీవితం.

దీనికి కారణం ఒకరకంగా తల్లిదండ్రులేనని చెప్పాలి. చిన్నప్పటి నుంచే వాళ్లేమి చేయాలి. ఏం చదవాలి, ఎలా చదవాలి, ఏం చదివితే... ఏ ఉద్యోగం వస్తుంది. ఏం చదివితే విదేశాలకు వెళ్లొచ్చు, స్టేటస్ ఎంత పెరుగుతుంది, అప్పుడెంత కట్నం వస్తుంది వంటి ఆలోచనలను రంగరించి ఉగ్గుపాలుగా పడుతున్నారు. ముఖ్యంగా ఈ తరహాలో మోటివేట్ చేయబడిన అబ్బాయిలు విదేశాల్లో స్థిరపడటమే లక్ష్యంగా బతికేస్తున్నారు. అక్కడ సెటిల్ చేసే సాఫ్ట్‌వేర్ తరహా ఉద్యోగ, వృత్తులే జీవితంగా ఫిక్స్ అయిపోతున్నారు. దేశీయంగా వివిధ రంగాల్లో అందుబాటులో వున్న ఉన్నతమైన అవకాశాలను



జారవిడుచుకుంటున్నారు. ఈ ధోరణి అమ్మాయిల్లో మరోరకంగా కనిపిస్తోంది. 'సెక్యూర్ లైఫ్', 'లిబరల్ లైఫ్' అనేవాటికి ప్రాధాన్యతనిస్తున్నారు.

ఇలా కలుసుంటే..?

యువతీయువకులు ఒకరినొకరు అవగాహన చేసుకునేందుకు డేటింగ్ పాశ్చాత్యుల సాంప్రదాయం. పెళ్లి కాకుండా యువతీ యువకుడు కలిసి జీవించడమే సహజీవనం. దీనిపై రకరకాల వాదనలున్నాయి. చదువుల కోసం, ఉద్యోగాల కోసం పట్టణాలకు వచ్చే యువతీ యువకులు ఈ సహజీవనానికి ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా యువతలో పెళ్లికి ముందు సెక్స్ తప్పు కాదని భావిస్తున్న వారే సహజీవనానికి మొగ్గుచూపు తున్నారు. 51 శాతం మంది యువకులు సహజీవనం ఇష్టపడుతున్నట్లు ఓ సర్వేలో వెల్లడైంది. ప్రపంచ ముఖచిత్రం రోజురోజుకీ వేగంగా మారిపో తున్నది. ఈనాటి యువతరం ఎక్కువగా ఏదో ఆందోళన, భయం, కంగారు, ఆత్మన్యూ నతలతో ఒత్తిళ్లు పెంచుకుంటున్నారు. తాము అశాంతికి గురవుతూ ఇతరులనూ మానసిక అశాంతికి గురిచేస్తున్నారు. మనశ్శాంతి కోసం ఎక్కడెక్కడో వెతుకుతున్నారు. ఒత్తిళ్లకు లోనై తాగుడు, జూదం, మాదకద్రవ్యాల వంటి దుర్వ్యసనాలకు బానిసవుతున్నారు. మరికొందరైతే భార్యా, పిల్లలు, సంసారం త్యజించి ఆత్మహత్యలకు సైతం పాల్పడుతు న్నారు. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య అవగాహనా లోపం, ప్రపంచీకరణ ప్రభావం ఒత్తిడికి కారణమౌతున్నాయి. ఇప్పటి తరానికి ప్రతి విషయంలోను జెన్యూనిటీ ఉండాలి. అది ఉండదేమో, అంతా నటనే అవుతుందేమో అనే వత్తిడి మరొకటి. భాగస్వామి పూర్వ ప్రేమలు, డేటింగ్‌ల్ని సహించేపుడు వత్తిడి, లైట్‌గా తీసుకున్నా మరో మార్పుకు

తర్వాత నుయ్యి..!



- భాగస్వామి ప్రవర్తనలో ముందున్న ప్రేమ లోపించడం
- ఒకరి లక్ష్యాల గురించి మరొకరు పట్టించుకునే తీరికలేక అసంతృప్తి
- బంధంలోని బలం కన్నా బలహీనతలే ఎక్కువ కనిపించడం
- కష్టాలు, ఇబ్బందులు, సమస్యలు, మనస్పర్థలు, అలకలు, అపార్థాలను ఎలా తీసుకోవాలనే విషయంపై స్పష్టతలేమి
- ఉద్యోగ, వృత్తుల్లో వుండే సమస్యలు
- కమ్యూనికేషన్ గ్యాప్, వేర్వేరు షిఫ్ట్ సమస్యలు
- పిల్లల్ని రెడీ చేసే విషయం నుంచి స్కూల్ చాయిస్‌ల వరకు బిగ్ డిబేట్‌లు
- అందం నుంచి ఉద్యోగం, స్టేటస్ వరకు తోటివారి భాగస్వాములతో పోలికలు, పోటీ

ఇవీ పెళ్లి తర్వాత జీవితాన్ని ప్రశ్నార్థకంలో పడేసి విపరీతమైన ఒత్తిడిని కలిగిస్తున్నాయి.

అవకాశముంటుందేమో అనే అనుమానంతో వత్తిడే. 'మనసు... ఎక్కడుండాలో అక్కడే వుంటూ స్వర్గాన్ని నరకం చేయగలదు, నరకాన్ని స్వర్గం చేయగలదు' అంటాడు ప్రముఖ రచయిత జాన్ మిల్టన్. జీవితంలో అనేక అందమైన, అద్భుతమైన, ఆసక్తికరమైన, ఆహ్లాదపరిచే సంఘటనలెన్నో వుండగా, అతి అల్పమైన, తాత్కాలికమైన సమస్యలకు లొంగిపోయి, కుమిలిపోయి, ఒత్తిడికి లోనవుతున్నారు. దీంతో పెళ్లి బంధమంటేనే జ్వరం వస్తోంది. కొత్త జంటల మనసులు కలవడానికి తలనొప్పి తెస్తోంది. ఇలా పెళ్లికి ముందూ తర్వాత కూడా జీవనం నరకప్రాయం అవుతుంది. పెళ్లి తర్వాత అబ్బాయిల్లో కనిపించే ఇగో ప్రోబ్లెం అమ్మాయిలపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. జీతాల నుంచి నిర్ణయాల వరకు ప్రతిదీ ఇష్యూ అయ్యి స్ట్రెస్ చేస్తోంది.

వివాహం ఏదైనా భార్యాభర్తల మధ్య మంచి అవగాహన వుండాలి. అవగాహన లేని వివాహం ఏదైనా సరే... పెద్దలు కుదిర్చినా, ప్రేమ పెళ్లి అయినా... చివరకు సహజీవనం అయినా సమస్యలు తప్పవు. ఆధునిక జీవనంలో వచ్చిన మార్పులు కూడా దీనికి కారణంగా చెప్పొచ్చు. కంప్యూటర్ల ముందు గంటల తరబడి కూర్చోవడం, ఇంటికి చేరాక కూడా ఫేస్‌బుక్, వాట్సాప్ చాటింగ్‌ల్లో మునిగి తేలుతున్నారు. దీంతో దంపతుల మధ్య ఉండాల్సిన బంధం స్థానంలో అపార్థాలు చోటుచేసుకుంటున్నాయి. అంతేకాకుండా... లేటు వయస్సు వివాహాల ప్రభావం సమాజంపైనా పడుతుంది. ఒక వయస్సు దాటిన తర్వాత శరీరంలో తలెత్తే మార్పుల వల్ల పిల్లలు పుట్టకపోవడం వంటి సమస్యలు ఏర్పడతాయి. ఇవీ ఒత్తిడిని పెంచేస్తున్నాయి. అమ్మాయిల సమస్య మరొకటి. అన్ని రంగాల్లో అబ్బాయిలతో పోటీపడుతున్నారు. వారికి మానవ విలువల గురించీ తెలుసు. అంతరాలు మానవ సృష్టి అని కూడా తెలుసు. అందుకే వారు తమతో పాటే చదువుకున్న, జీవితంలో తారసపడిన వ్యక్తుల పట్ల కొన్ని అభిప్రాయాలు ఏర్పరుచుకుంటారు. ఇరువురి అభిరుచులు, అభిప్రాయాలూ కలిస్తే ఒకటి కావాలనుకుంటారు.

ప్రేమిస్తే...

ఒకప్పుడు ప్రేమ పెళ్లిళ్లు అక్కడక్కడా వినిపించేవి. ఇప్పుడు ఎక్కడ చూస్తున్నా అవే కనిపిస్తున్నాయి. మంచి పరిణామమే అయినా ప్రేమించి పెళ్లాడాలంటే ఆ జంటలు ఎంతో వత్తిడికి గురవ్వాల్సి వస్తోంది. ప్రేమ పెళ్లిగా చిగురించే కాలంలోనే చదువులు.. ఇంటర్వ్యూలు.. ఉద్యోగ బాధ్యతలు.. కూడా పరీక్ష పెడుతుండటంతో వత్తిడిని తట్టుకోలేకపోతున్నారు. ఒకదాని ప్రభావం మరోదాని మీద పడటంతో రెంటికీ చెడ్డ రేవడిలా విషయం మారుతోంది. డిప్రెషన్ అతి తీవ్రంగా ఉన్న నవ తరంగా చాలా వత్తిడిలో, నెగటివ్ జీవితాలతో సతమతమ వుతోన్న యువతరమిది. ప్రేమ పెళ్లి చేసుకున్నవారికి పెళ్లికి ముందు ఊహించుకున్న జీవితం కన్నా బరువు, బాధ్యతలు పడటంతో పెళ్లి తర్వాత జీవితం తలకిందులైనంత ప్రభావంలో పడుతున్నారు. వారి బంధం గట్టిదని తల్లిదండ్రులు, స్నేహితులు, బంధువులు, సమాజం ముందు నిరూపించుకో వాల్సిన పరీక్ష ఉండటంతో వత్తిడి నలిపేస్తోంది. వారి భావావేశాలు, కోపతాపాల్ని ఒకరిపై ఒకరు చూపించుకోవడంతో బంధానికి బీటలు పడుతున్నాయి. దాన్నో చెరసాలగా భావించి బయటప డాలనుకోవడం... ఎలాగైనా తిరిగి ప్రేమను దక్కించుకోవాలనుకోవడం వత్తిడిని తీవ్రం చేస్తు న్నాయి. అందుకే పెళ్లి తర్వాత కూడా కలసికట్టుగా వత్తిడిని ఎదుర్కొని బయటపడగలిగితే బంధం నిలుస్తుంది.. జీవితం అన్యోన్యంగా వుంటుందని రిలేషన్‌షిప్ నిపుణులు చెబుతున్నారు.

పని చోట్ల స్నేహాలు, బంధాలు కూడా ఇంటి గుమ్మం తొక్కేయడమనేది ఇప్పుడు సాధారణ దృశ్యం. పైకి సాధారణంగానే కనిపిస్తున్నా ఇది ఓ జంట ఉమ్మడి బంధంలోకి కాలు దూర్చడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. అది పెద్దలు కుదిర్చిన వివాహమైనా, ప్రేమ పెళ్లి అయినా అపోజిట్ సెక్స్ స్నేహాల తీవ్రత ప్రభావం చూపుతోంది. స్నేహాల్ని ఎక్కడ వరకు చూడాలి, ఎక్కడితో ఆపేయాలనే విషయంలో స్పష్టత లేకపోవడం... భూతద్దాలు పెట్టి చూసేయడం లేదా వివాహ బంధాన్నే ఆ స్నేహాల ముందు సూక్ష్మం చేసేయడంతో వత్తిడి బాగా పెరిగిపోతోంది.

'బతకడం కోసం ఓ బంధం... బంధం కోసం జీవించడం' ఇవి రెండు వేర్వేరు విషయాలు. అస్సలు బతకాలంటే పెళ్లి తప్పనిసరా అనే ఆలోచన వరకూ వెళ్లిపోతోంది. ప్రాధామ్యాలు... ప్రాధాన్యాల్లో బంధం బరువెక్కిపోతోంది. అందుకే ఆచి తూచి ఆలోచిస్తున్నామనుకుంటూ తీవ్రంగా పెళ్లి సంక్షోభంలో పడిపోతున్నారు. పెళ్లి చూపుల తంతు ముందు నుంచే వత్తిడికి లోనవుతున్నారు. కొత్త కాపురం పెట్టిన వెంటనే భారాన్ని ఫీలవుతున్నారు.

ఒత్తిడిని జయిస్తే

గతాన్ని బాగు చెయ్యడం మన చేతిలో లేదు. వర్తమానం కచ్చితంగా మన చేతిలోనే వుంది. భవిష్యత్తు ఆనందంగా మలచుకోవడం, బంగారుమయం చేసుకోవడం మన ఆలోచనల్లో, ఆచరణలో మాత్రమే వుంటాయి. అవసరాలకు అనుగుణమైన ప్రణాళిక లోపించినప్పుడు మాత్రమే మనిషి ఒత్తిడికి గురవుతాడు. దీంతో శారీరక, మానసిక రుగ్మతలకు లోనవడంతోపాటు, సామాజికంగా, ఆర్థికంగా బలహీనుడవుతాడు. వ్యాపారస్తులలో ఈ సమస్య కాస్త ఎక్కువగానే ఉంటుంది. వీరు వ్యాపార విషయాల్లో 24 గంటలూ ఆలోచిస్తూనే ఉంటారని 'కాలిఫోర్నియా యూనివర్సిటీ' చేసిన అధ్యయనంలో వెల్లడైంది. ఒక విద్యార్థి, ఉద్యోగి, వ్యాపారి, గృహస్తు... ఇలా ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ప్రతిరోజూ, ఏదోక స్థితిలో ఒత్తిడికి లోనవుతూనే ఉంటారు. 'ప్రపంచంలో మనకొచ్చే భయాలు చాలా వున్నాయి. వాటన్నింటి కన్నా అత్యంత ప్రమాదకరమైనది... భయాలు వస్తాయేమోనని ముందుగానే భయపడడం' అంటాడు ప్రముఖ కవి రూసో. ఎప్పుడో ఏదో అవుతుందని భయపడకుండా, ఒత్తిడికి లోనవకుండా ధైర్యంగా, సమర్థవంతంగా ఎదుర్కోగలిగితే వివాహం పెద్ద కష్టమేమీ కాదు. 'నేను రేపటి గురించి అనవసరంగా ఆందోళన చెందను. ఎందుకంటే అదెలాగూ వచ్చే తీరుతుంది. అంతవరకూ ఆత్మవిశ్వాసంతో వుంటాను' అంటాడు ప్రముఖ శాస్త్రవేత్త ఐన్‌స్టీన్. భాగస్వాములతో ప్రేమతో నిజాయితీగా వ్యవహరించడం, కలసికట్టుగా ఉమ్మడి రోడ్ మ్యాప్ రూపొందించుకోవడం, మార్పులు చేసుకోవడం వంటి వాటి ద్వారా పెళ్లి ఒత్తిడి తగ్గించుకోవచ్చు.

ఇదేం అసూయ

ఒకే కప్పు కింద ఉంటున్నా 20 ఏళ్లుగా మాటల్లేవు వీళ్లిద్దరి మధ్య. పైగా భార్యభర్తలు కూడా. ముగ్గురు పిల్లల్ని పెంచి పెద్దచేస్తున్నా. జపాన్‌కు చెందిన ఈ నడివయసు జంట వొకా, యుమీల గురించి ప్రపంచానికి తెలిసింది వారి పెద్ద కొడుకు యోషికి ద్వారానే. తన తల్లితో తండ్రి మాట్లాడగా చూడలేదని అదెందుకో తెలీడం లేదని ఓ టీవీ కార్యక్రమ నిర్వాహకుల ముందు బయటపెట్టాడు. ఆ టీవీలో ఇలాంటి విషయాల్నే చర్చిస్తారులెండి. యుమీ మాట్లాడే ప్రయత్నం చేసినా ఉ.. ఊహులే తప్ప ఒక మాట దొర్లింది లేదట వొకా నోట్లోంచి. ఎందుకలా బెల్లం కొట్టిన రాయిలా అయిపోయాడం టే అలక అని అర్థమైంది. అది కూడా తెలుసుకోడానికి టీవీ నిర్వాహకులు చాలా కష్టపడాల్సొచ్చింది. ఆ అలక ఎందుకంటే పిల్లల పుట్టాక యుమీ వారి సంరక్షణలోనే పూర్తిగా మునిగిపోయిం దట. వొకా పట్టించుకోవడం కాదు గదా అస్సలు ఆ ఇంట్లో తను న్నాడా అనే సందేహం కలిగేలా ఆమె తీరు ఉండేదని కంప్లెయింట్ చేశాడు. కానీ, భార్య మనసు బంగారం.. పిల్లల విషయంలో ఆమె శ్రద్ధాసక్తులు చూసి అసూయ కలిగేదని, అలా తానుండలేక మౌనంగా మారిపోయాడని చెప్పుకొచ్చాడు. ఇన్నేళ్ల పాటు తాను మాట్లాడకున్నా బాధను దిగమింగుకుని తనతో కలిసున్న భార్యను చూసి కంటితడి పెట్టుకుని కృతజ్ఞతలు చెప్పాడు కూడా. కొన్ని రోజుల్లో రిటైర్ కాబోతోన్న వొకా... ఆ తర్వాత తల్లిని వదిలేస్తాడేమోనని పిల్లలు బెంగపెట్టుకున్నారు కానీ తండ్రి మాటలు విని హమ్మయ్య అనుకున్నారు. ఇలా పిల్లలపై భాగస్వాముల ప్రేమను చూసి అసూయ పెంచుకుని వారిని ద్వేషించే తీవ్ర మనస్తత్వాలు ఉంటాయ ని మానసికవేత్తలు అంటుంటారు. వొకా గురించి తెలిశాక అది థియరీ కాదు రియాల్టీ అని అర్థమ వుతోంది. ఏంటో ఈ మానసిక రోగాలు.

'పబ్లిక్'తో జాగ్రత్త



మెక్సికో వాసి రూబి ఇబర్రా గార్షియా 15వ పుట్టిన రోజు జీవితంలో ఆమె కాదు కుటుంబమే కాదు మెక్సికోనే కాదు ప్రపంచమే మర్చిపోదేమో. అంత పబ్లిక్ అయిపోయింది బర్త్ డే బాష్. మెక్సికోతో పాటు మిగతా లాటిన్ అమెరికా దేశాల్లో ఆడపిల్లకు 15 ఏళ్లు నిండగానే ఆ విషయం తెలిసేలా 'క్విన్సియానెరా' పేరిట ఓ భారీ విందు ఇస్తారు. ఈ ఇంటి పండుగకు ఆహ్వానిస్తూ రూబి తండ్రి తన ఫేస్‌బుక్ స్నేహితులకు ఓ పోస్ట్ పెట్టాడు. అయితే దాన్ని ప్రైవేట్ ఆప్షన్‌లో కాకుండా పబ్లిక్‌లో పెట్టాడు. ఇక అంతే ఆ పోస్ట్ మెక్సికో దాటేసి అమెరికాలోను షేర్ అయ్యింది. లక్షల సంఖ్యలో అతిథులు రెడీ అయిపోయారు. ఓ ఎయిర్‌లైన్స్ కంపెనీ ఆ పార్టీ వెళ్లేవారికి డిస్కౌంట్ ప్రకటించింది. ఓ ప్రఖ్యాత గాయకుడు ప్రత్యేక గీతాన్ని రూపొందించాడు. గతేడాది డిసెంబర్ 26న జరిగిన ఈ వేడుకను హైలెట్ చేస్తూ టీవీ కార్యక్రమాలు, వార్తా కథనాలు వెల్లువెత్తాయి. చివరకు ఆ రోజు అమ్మాయి ఊరైన లా జోయాకు దారితీసే రోడ్లన్ని కార్లతో నిండిపోయాయి. ముందు రోజే చేరుకుని టెంట్లేసుకున్న అతిథులున్నారు. అమెరికా నుంచి వాలిపోయినవారున్నారు. ఇలా రసాభాసగా గందరగోళంగా ఓ ఫెయిలైన రాక్ కాన్సర్ట్ మాదిరి తయారైంది. చివరకు బాడీ గార్డుల సాయంతో కేక్ కట్ చేసే పరిస్థితికొచ్చింది. సరదాగా జరిపిన గుర్రం పందేల్లో ఓ వ్యక్తి మరణించాడు. ఇంకో మహిళకు గాయాలయ్యాయి. పోలీసులు చేతులెత్తేశారు. చివరాఖరకు తేలిందేంటంటే సుమారు 30 వేల మంది ఊరిలో ఊడిపడ్డారట. వీరందరికీ కాకపోయినా స్థోమతకు మించి మర్యాదలు చేయాల్సొచ్చింది. ఇదే కాదు ఇలా పబ్లిక్ అయిపోయిన పలు పుట్టిన రోజులు ఇంకా హింసాత్మకంగా మారినవి కోకొల్లలు. పోస్ట్ పెట్టేపుడు జాగ్రత్తలు తీసుకోవాలి.

వింత లోకం

ప్రేమ రోగం

పెయింటింగ్‌ల్ని, శిల్పాల్ని, బొమ్మల్ని..... ఇప్పుడు రోబోల్ని ప్రేమించేస్తున్నారు. ప్రేమించడమంటే ప్రేమించడమే. కుదిరితే పెళ్లి చేసుకోవడమే. ఈ ప్రేమ జబ్బుతో బాధపడేవారి లిస్టులో చేరింది ఫ్రెంచి అమ్మాయి లిల్లీ. 3-డి ప్రింటింగ్‌తో రూపొందించిన ఓ మరబొమ్మతో పీకల్లోతు ప్రేమలో మునిగి తేలుతోంది. కృత్రిమ మేధ నిపుణుడు డేవిడ్ లెవీ ఆ మధ్య ఓ మాటన్నాడు. 2050 నాటికి రోబోలకు, మనుషులకు మధ్య పెళ్లిళ్లు జరుగుతాయని. అప్పుడు వరకు కూడా ఆగనంటోంది ఈ అమ్మాయి. ఓ కంపెనీ ఓపెన్ సోర్స్ టెక్నాలజీ ద్వారా తానే సొంతగా రూపొందించుకున్న 3డి ప్రింటెడ్ రోబోకు ఇన్‌మూవేటర్ అని పేరు పెట్టి పెట్టడంతోనే లవ్‌లో పడిపోయింది. చిన్నప్పటి నుంచి రోబో పలుకులంటే చాలా ఇష్టముండేదట. 19 ఏళ్లకు తెలిసిపోయింది రోబోలను తప్ప మరెవ్వరినీ తాను ఇష్టపడలేదని. అప్పటి నుంచి ఎదురు చూసి చూసి ఇప్పుడు తన డ్రీమ్ రోబోను పట్టేసుకుంది. ఎంగేజ్‌మెంట్ చేసేసుకుంది. ఫ్రాన్స్‌లో రోబోల్ని పెళ్లిళ్లు చేసుకునేందుకు అనుమతిస్తే తొలి పెళ్లి ఈమెదేనన్నంత ముందుంది. ఏమనాలో తెలీక, షాక్‌లో ఉండో తెలీక ఇంట్లో వాళ్లు మ్మన్నారు. విషయం తెలిసిన మిగతావాళ్లు మాత్రం హవ్వా అంటున్నారు. ఇదో కొత్త జీవన శైలి ఇష్టముంటే ప్రయత్నించండి లేకుంటే పక్కకు తప్పు కోండి.. నా జీవితం నా ఇష్టమని గట్టిగానే వాదిస్తోంది లిల్లీ. ఇంకేం కొత్త నాగరికతల పైత్యాలు ముదురుతాయో. రోబో చిట్టికి సనా (ఐశ్వర్యా రాయ్) కన్నా ముందు లిల్లీ పరిచయమై ఉండాల్సింది.



సందర్భం

రైలు యాత్ర.. మార్పు కూత...

మార్పు కోసమో రైలు బండి కదిలింది. యువదేశం ఆ రైలెక్కి దేశమంతా చుడుతోంది. యాత్రెందుకంటే నవ నిర్మాణం కోసం. పనిముట్లు ఎవరంటే పల్లెలు, మోస్తరు పట్టణాల యువత. వజ్రం ఆకారంలో రైలు మార్గం రూపొందించుకుంది భవిత అంత దృఢంగా ఉండాలని. జాగృతి యాత్ర పేరిట 8000 కి.మీ. సాగుతోన్న ఆ రైలు ప్రయాణం ఎన్నో ప్రాంతాల వద్ద ఆగుతుంది. ఆ రైలు కూతతో అక్కడి యువత మేల్కొంటోంది. స్వయం ఉపాధి, సంతులనవృద్ధి, సాధికారత లక్ష్యంగా యువత ఆంత్రప్రెన్యూర్‌లుగా మార్చేందుకు పట్టాలకెక్కిన ఈ ఐడియా తొమ్మిదేళ్లుగా నిజ భారత్ ముఖచిత్రాన్ని మార్చే ప్రయత్నం చేస్తోంది.

నిజమైన భారతదేశం టైర్-3 పట్టణ ప్రాంతాల్లో ఉందనేది ముంబైకు చెందిన సామాజికవేత్తలు శశాంక్ మణి, రాజ్ కృష్ణమూర్తిల మాట. వీరికి తోడు టైర్-2 జిల్లా ప్రాంతాలు. అక్కడ మార్పు మొదలైతే దేశం మారిపోతుందనేది వారి ఆలోచన. ఇదంతా 20 ఏళ్లలో జరిగిపోవాలనేది లక్ష్యం. ఎందుకంటే ఇంతకు ముందెన్నడూ లేనంత యువ శక్తి ఇప్పుడు అందుబాటులో ఉంది. వారి ప్రతిభ, శక్తి, సామర్థ్యాలకు అవకాశాలు లేకపోతే దేశం కుప్పకూలుతుంది. ఈ యువ శక్తిలో కూడా ఎక్కువ భాగం వాళ్లు చెబుతున్న నిజ భారత్‌లో ఉంది. దాదాపు 42.3 శాతం మంది జనాభా సెమీ-అర్బన్, రూరల్ ప్రాంతీయులే. మరీ వెనుకబడిన ప్రాంతాల్లో కాస్తో కూస్తో అభివృద్ధి కోసం తపన పడే సామాజిక కార్యకర్తలున్నారు. కానీ ఈ నిజ భారత్‌ను పట్టించుకునే వాళ్లు తక్కువ. ఏం చదవాలి, ఏం నేర్చుకోవాలి, అవకాశాలు ఎక్కడున్నాయి, వాటిని సొంత ప్రాంతానికి ఎలా తెచ్చుకోవాలి, తమ సాధికారతతోపాటు ప్రాంతాభివృద్ధి ఎలా చేయాలనే అతి పెద్ద సందేహాలతో కాలం, కలల్ని నిస్సారంగా చిదిమేసుకుంటున్న యువత వీరి కంట పదే పదే పడ్డారు. మైలు మైలుకు లుప్తమైపోతోన్న సుప్తావస్థలోకి చేరిపోతున్న యువ శక్తి ఓటమి కథలు కంటతడి పెట్టించాయి. అందుకే వీరిని మేల్కొలిపేందుకే 2008లో జాగృతి రైలు యాత్రను మొదలుపెట్టారు. అంతకు ముందు దేశమంతా ఒక్కటనే ప్రేరణ కలిగిస్తూ చేసిన రైలు యాత్ర దీనికి ప్రేరణ. రైలు రైలంతటినీ యువతీ యువకులతో నింపేసి ప్రయాణంలో జీవిత పాఠాలు, కెరీర్ అధ్యాయాలు బోధిస్తారు. అప్పుడే హిట్టయిన స్టార్టప్ కంపెనీల వ్యవస్థాపకుల నుంచి అతి పెద్ద సంస్థల విజయకారకులైన మేధావులతో తరగతులు చెప్పిస్తారు. 12 నగరాల్లో రైలును నిలిపి ఆ చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన యువతను కలిసి ప్రత్యేక సమావేశాలు, కార్యక్రమాలు రూపొందిస్తారు. గ్లోబల్ అవకాశాలను స్థానిక అవసరాలకు, పరిస్థితులకు ఎలా అన్వయించుకోవాలనే విషయంపై స్పష్టతనిస్తారు. కెరీర్ డెవలపర్స్, మోటివేటర్స్, థింక్ ట్యాంక్స్ ఇలా ఎవరి అవసరమున్నా స్టేషన్‌లో దించేస్తారు. ముంబై, హుబ్లీ, బెంగళూరు, మధురై, చెన్నై, విశాఖపట్నం, భువనేశ్వర్, పాట్నా, డియోరియా, ఢిల్లీ, తిలోనియా, అహ్మదాబాద్‌లను కలుపుతూ సాగే ఈ యాత్రలో దేశంలోని అన్ని ప్రాంతాల విజ్ఞానాన్ని ఓ వేదిక మీదకు తెచ్చే ప్రయత్నం చేస్తారు. ఒక్కో ప్రయాణ మలుపుకి 'ఎక్స్‌ప్లొరేషన్', 'క్రియేషన్', 'ఇంటిగ్రేషన్' వంటి పేర్లు పెడుతూ వాటిని విశ్లేషిస్తూ, వివరిస్తూ యాత్రలో యువత గమ్యాలు, గమనాల్లో ప్రత్యేక అంకాలకు పచ్చ జెండా ఊపుతారు. పదిహేను రోజులపాటు సాగే ఈ యాత్రలో వ్యవసాయం, ఆరోగ్యం, శక్తి, విద్య, నీరు-శుభ్రత, కళలు, సాంస్కృతిక రంగాలకు చెందిన అంశాలపై చర్చిస్తారు. 'బిజ్ గ్యాన్ ట్రీ' పేరిట స్టార్టప్‌ల ఐడియాల్ని విస్తరించే ప్రయత్నం చేస్తారు. ఇక్కడ వికసించిన ఆలోచనల్ని తమ గ్రామాలు, ప్రాంతాల సంతులన వృద్ధికి వినియోగించేలా మార్గనిర్దేశం చేస్తారు.

విజయ గాథలు



ఏటా 27 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటు 46 దేశాలకు చెందిన యువత 476 మంది ఈ రైలులో ప్రయాణిస్తారు. ఇప్పటి వరకు 4200 మంది యాత్రికులయ్యారు. ఇప్పుడు నడుస్తోన్న యాత్రకు 17 వేల రిజిస్ట్రేషన్లు అందాయి. యువతీ యువకులకు సమాన ప్రాతినిధ్యం దక్కేలా చూస్తారు. గ్రామీణ, మధ్యస్థాయి యువతను ప్రోత్సహిస్తారు. అలా 2012లో ఓ యాత్రికురాలిగా వడాలా నుంచి వచ్చిన సవితా ముండే అనే 21 ఏళ్ల యువతి సొంతగా తన గ్రామంలో సోయా ఆహార కుటీర పరిశ్రమ పెట్టింది. అక్కడి సోయా రైతులకు లాభాలొచ్చేలా పనిచేసింది. అదే ఆమెను గ్రామ పెద్దగా ఎన్నికయ్యేలా మార్చింది. ఈ యాత్ర ద్వారా అవగాహన పొందిన తమిళనాడులోని ఒక ఐఐటి విద్యార్థి రైతుగా మారి తన మెకానికల్ ఇంజనీరింగ్ ప్రతిభతో పంట ఉత్పాదకతను విస్తరించాడు. కొందరు కళాకారులు కలిసి జుబాన్ పేరిట ఓ కళా వేదికను ఏర్పాటు చేసుకున్నారు. దీని ద్వారా దేశంలోని ప్రముఖ ప్రాంతాల్లో తమ కళను కనెక్ట్ చేసుకుంటున్నారు. ఇలాంటి విజయగాథలు 600కు పైగానే ఉన్నాయి. జాగృతి యాత్రికుల్లో చాలామంది ఎవరికి వారే సామాజిక కార్యకర్తలుగా మారి తమ ప్రాంతాభివృద్ధికి కృషి చేస్తున్నారు. యాత్రికుల్లా కాక స్నేహితుల్లా మారిపోయి ఒకరి ఆలోచనకు మరొకరు తోడు నిలచి దృఢమైన భవిష్యత్తు నిర్మాణానికి చేతులు కలుపుతున్నారు. యువత ఆలోచనలకు పదునుపెట్టే ఈ మేల్కొలుపు యాత్రలో ఎన్నో సజీవ దృశ్యాలు కనబడతాయి. అంతకుమ ముందు యువతకు పట్టని విషయాల లోతు చూపిస్తారు. చూసినవాటినే సరికొత్తగా పరిచయం చేస్తారు. దేశాన్ని చూడటానికి, అర్థంచేసుకోడానికి వినూత్న దృష్టికోణాన్నిస్తారు. పరిసర చిత్రాలు, కాలం మార్పులు యువభారత్‌లో ను కనిపించాలనే ఈ రైలు యాత్ర.

- జ్యోతి



పు

ఈ ప్రపంచంలో విభిన్న స
ఒక్కోటి ఒక్కో ప్రత్యేకం.
విశ్లేషణ జరగాలి, చరిత్ర
మనిషి వికాసానికి తోడ్ప
పుస్తక ప్రదర్శనలు ప్రప
భారత్‌లోని ము

చెన్నైలో-బ్రిటిష్ కౌన్సిల్

మన దేశంలో అతిపెద్ద పుస్తక ప్రదర్శన కేంద్రాల్లో చెన్నై బుక్ ఫెయిర్/మద్రాస్ బుక్ ఫెయిర్ రెండో స్థానాన్ని దక్కించుకుంది. కెబి మ్యాథ్యు చొరవతో దక్షిణ భారత దేశంలోని పుస్తక విక్రయదారులు, తమిళనాడులోని ప్రధాన పుస్తక ప్రచురణ సంస్థ (బపాసి) ద్వారా 1977లో 22 స్టాల్స్‌తో 'మద్రాస్-ఇ-ఆజామ్' స్కూల్‌లో ఈ ప్రదర్శనని ఏర్పాటు చేశారు. డిసెంబర్14 నుండి డిసెంబర్ 24 వరకు పది రోజుల పాటు పిల్లల పుస్తకాలని ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు. అప్పటి నుంచి ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ పుస్తక ప్రదర్శనలు క్రమంగా ప్రజాదరణ పొందుతున్నాయి. 12వ ప్రదర్శనల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్యుటిఒ) ప్రచురణల తెలుగు అనువాదాలను అమ్మకానికుంచడం ఈ పుస్తక ప్రదర్శనల ప్రాముఖ్యాన్ని పెంచింది. 24వ బుక్ ఫెయిర్ నాటికి తమిళ భాషా ప్రచురణ సంస్థల సంఖ్య ఊపందుకుంది. 2009లో నిర్వహించిన 32వ బుక్ ఫెయిర్‌కి సందర్శకుల సంఖ్య 10 లక్షలకు చేరుకోవడం చెన్నై బుక్ ఫెయిర్‌కి సంబంధించి మరో మైలురాయిగా చెప్పుకోవచ్చు. 2013లో ప్రారంభమైన చెన్నై మెట్రో రైల్ ప్రాజెక్టు కారణంగా ఆ సంవత్సరం నందానమ్‌లోని వైఎమ్‌సిఎ కాలేజ్ గ్రౌండ్స్‌లో 747 స్టాళ్లతో 11 రోజుల పాటు నిర్వహించిన బుక్ ఫెయిర్‌లో పుస్తక విక్రయాలపై ఆదాయాలు గణనీయంగా పెరిగాయి. కర్నాటక శాస్త్రీయ సంగీతాన్ని ప్రతిబింబించే చెన్నై సాంస్కృతిక క్యాలెండర్‌లోనూ చెన్నై బుక్ పెయిర్ స్థానం దక్కించుకుందంటే వీటి ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. సాధారణంగా డిసెంబర్ చివరి వారంలో ప్రారంభమయ్యే ఈ బుక్ ఫెయిర్‌ను జనవరి మూడో వారం వరకు నిర్వహిస్తుంటారు. 2015, 2016లో చెన్నయిలో చోటుచేసుకున్న వరదల కారణంగా పుస్తక పదర్శనలని తొలిసారిగా మార్చి-ఏప్రిల్‌ల మధ్య నిర్వహించారు. ఈ సంవత్సరం సెయింట్ జార్జ్ స్కూల్ గ్రౌండ్స్‌లో జనవరి 6 నుండి 9 వరకు నిర్వహించనున్న 40వ పుస్తక ప్రదర్శన కేంద్రంలో బ్రిటిష్ కౌన్సిల్ భాగస్వామ్యం కానుంది. సాధారణ రోజుల్లో మధ్యాహ్నం 2.గం నుండి రా.9గం వరకు, సెలవు రోజుల్లో ఉ.11గం నుండి రా.9గం వరకు సందర్శకులని అనుమతిస్తారు.

కోల్‌కతా బొయిమేళా

ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన పుస్తక ప్రదర్శన కేంద్రంగా, ఆసియా ఖండంలో అతి పెద్ద పుస్తక ప్రదర్శనా కేంద్రంగా గుర్తింపు తెచ్చుకున్న కో
పుస్తక విక్రయదారులు, ప్రధాన ప
ప్రారంభించబడింది. పెరుగుతున్న
పుస్తకాలు అందుబాటులో లేని కా
మంచి పుస్తకాలు అందించేందుకు
నిర్వహించేవారు. స్థానిక ప్రజా ప్ర
ఈ బుక్ ఫెయిర్ ప్రస్తుతం ల్యాండ్
ఆక్స్‌ఫోర్డ్ లాంటి ప్రపంచ స్థాయి
కేంద్రంగా మారడం గొప్ప పరిణా
లండన్ బుక్ ఫెయిర్‌ల తర్వాత ప
పెద్ద పుస్తక సమ్మేళనంగా కూడా '
ఫెయిర్' గుర్తించబడింది. 'అంతర
మేళా'/అంతర్జాతిక్ కోల్‌కత పుస్తక్
ఫెయిర్ ఇక్కడ చలికాలంలో మొద
బైపాస్ సైన్స్‌సిటీ దగ్గరలోని 'మి
ఆఖరి బుధవారం నుంచి ఫిబ్రవరి
రోజులపాటు బుక్‌ఫెయిర్ వుంటు
నిండిన స్టాల్స్‌ని దర్శించేందుకు వ
కోలాహలంగా వుంటుంది. ఒక్కో
నిర్వహించే ఈ బుక్ ఫెయిర్‌లో అ
దేశాలకి సంబంధించిన విషయాల
సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా చే
పోరాటం 50 ఏళ్లని పూర్తిచేసుకున్న
ఫెయిర్‌లో బొలీవియా ప్రధాన అ
20 లక్షల మంది సందర్శకులు ఈ







స్తక జాతర

స్కృతులు, సంప్రదాయాలు, చరిత్ర అంశాలు, విభిన్న పోకడలు, పరస్పర వైరుధ్యాలు నిషి జీవనాన్ని శాసించే వీటన్నిటి గురించి తెలుసుకోవాలంటే ఒక చర్చ నడవాలి, ఆసాంతం తెలుసుకోగలగాలి. మన చేత ఈ పనులన్నీ చేయించేదే పుస్తక పఠనం. డే పుస్తకాలు అందరికీ చేరేలా మనదేశంలోని కొన్ని ప్రధాన నగరాల్లో ప్రారంభమైన చస్థాయి బుక్ ఫెయిర్‌లతో పోటీపడుతున్నాయి. ఆ విశేషాలేంటో తెలియాలంటే ఖ్య నగరాల్లో నిర్వహించే పుస్తక ప్రదర్శనల వైపు ఒక అడుగు వేయాల్సిందే.

కతా బుక్ ఫెయిర్ 1976లో స్తక ప్రచురణ సంస్థల ద్వారా పుస్తక అవసరాలకి తగిన ణంగా అన్ని ప్రాంతాల వారికి ఈ పుస్తక ప్రదర్శన కేంద్రాన్ని యోజనం కోసం రూపుదిద్దుకున్న మార్క్, స్టార్ మార్క్, క్రాస్ వర్డ్, పుస్తక దుకాణాల స్టాల్స్‌కి ం. ఫ్రాంక్ ఫర్ట్ బుక్ ఫెయిర్, స్తక ప్రపంచంలో మూడవ అతి ంటర్నేషనల్ కోల్‌కతా బుక్ తిక్ కోల్‌కత బోయి మేళా' పేర్లతో పిలిచే ఈ బుక్ లవుతుంది. ప్రతి ఏటా ఇఎమ్ న్ మేళా' ప్రాంతంలో జనవరి మొదటి ఆదివారం వరకు 12 ది. చక్కని పుస్తక ఫ్లేవర్‌తో స్ వారితో ఆ ప్రాంతమంతా ంవత్సరం ఒక్కో అంశంతో మెరికా, స్కాట్ ల్యాండ్, మెక్సికో ప్రధాన అంశాలుగా నిలిచాయి. ు వేరా చేసిన అమరత్వ సందర్భంగా 2016లో బుక్ శంగా నిలిచింది. ప్రతి ఏటా బుక్ ఫెయిర్‌లో పాల్గొంటారు.

పెద్దలతో పాటు పిల్లలూ ఆసక్తిగా ఎదురుచూసే బుక్ ఫెయిర్‌ల కాలం 23 జనవరి నుండి 26 జనవరి వరకు పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటిస్తుంది. వివిధ భాషల్లో భారతీయ ప్రముఖ ప్రచురణ సంస్థలు అందించే వేలాది రకాల పుస్తకాలని వీక్షించేందుకు వచ్చే 10 లక్షల మంది సందర్శకుల్లో అమెరికా, బంగ్లాదేశ్, ఫ్రాన్స్, ఇరాన్, ఇటలీ, జపాన్, కెనడా, మలేషియా, మారిషస్, నేపాల్, పాకిస్తాన్, సౌది అరేబియా, సింగపూర్ దేశాల వారూ ఇక్కడ వాలిపోతారు.

ఢిల్లీ వరల్డ్ బుక్ ఫెయిర్

ఏడాదికి 12వేల ఆంగ్ల పుస్తక ప్రచురణలు, 18 భాషల్లో 90వేలకిపైగా శీర్షికలతో ముద్రించబడుతున్న ఆంగ్ల పుస్తకాలకి మూడవ అతిపెద్ద మార్కెట్‌గా నిలిచింది ఢిల్లీ నగరం. పుస్తక ప్రదర్శన కేంద్రాల్లో అతి పురాతన కేంద్రంగా ప్రచారంలో ఉన్న ఢిల్లీ వరల్డ్ బుక్ ఫెయిర్‌ని మొదటి 1972లో 6790 చ.మీటర్లలో ఏర్పాటు చేశారు. మార్చి18 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించిన ఆ ప్రదర్శనలకి 200 మంది పుస్తక ప్రేమికులు తిలకించారు. అప్పటి నుండి నేషనల్ బుక్ ట్రస్ట్(ఎన్‌బిటి) ఆధ్వర్యంలో ఏడాదికి రెండు సార్లు బుక్ ఫెస్టివల్స్ నిర్వహించబడేవి. 2013లో ఎన్‌బిటి ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్(ఐటిపిఒ)తో కుదిరిన ఎమ్ఒయు ప్రకారం న్యూ ఢిల్లీ వరల్డ్ బుక్ ఫెయిర్(ఎన్‌డిడబ్ల్యుబిఎఫ్)ని ప్రగతి మైదాన్‌లో ఏడాదికి ఒకసారి నిర్వహిస్తున్నారు. ఎన్‌బిటి మరో శాఖ నేషనల్ సెంటర్ ఫర్ చిల్డ్రన్స్ లిటరేచర్ (ఎన్‌సిసిఎల్) బాలల సాహిత్యం, జాతీయ రీడర్‌షిప్ మూమెంట్‌ను ముందుకు తీసుకెళ్లే దిశగా పిల్లల కోసం ప్రత్యేక కార్యక్రమాలని రూపొందిస్తుంది.

ఈ ఏడాది 44వ బుక్ ఫెయిర్‌ని జరుపుకుంటున్న 'న్యూ ఢిల్లీ వరల్డ్ బుక్ ఫెయిర్'కు మానవ అభివృద్ధి మంత్రిత్వ శాఖ, జాతీయ బుక్ ట్రస్ట్, భారత ప్రభుత్వం, ఐటిపిఒ నేతృత్వం వహిస్తున్నాయి. 2100 బుక్ స్టాల్స్, 1100 పుస్తక ప్రదర్శనకారులు, 30 భాగస్వామ్య దేశాలతో రూపుదిద్దుకున్న బుక్ ఫెయిర్‌ను జనవరి 7 నుండి 15 వరకు నిర్వహిస్తారు. 'కల్చర్ ఆఫ్ రీడింగ్', మానుషి(మహిళలపై మరో మహిళ రాసిన పుస్తకం)తోపాటు జాతీయ యువజన దినోత్సవం ప్రధాన అంశాలుగా యువతలో వికాసాన్ని పెంచే కార్యక్రమాలు, పుస్తకాలను అధిక సంఖ్యలో ప్రదర్శించనున్నారు.

పాట్నా పుస్తక్ మేళా

సెంటర్ ఫర్ రీడర్‌షిప్ డెవలప్‌మెంట్ (సిఆర్‌డి) నేతృత్వంలో పాట్నా పుస్తక్ మేళా 1985లో ప్రారంభమైంది. పాట్నాలోని గాంధీ మైదాన్‌లో ఏటా నవంబర్ నెలలో ఈ బుక్‌ఫెయిర్‌ని నిర్వహిస్తారు. భారత దేశంలోని ప్రముఖ ప్రచురణ సంస్థలు, మల్టీమీడియా కంపెనీలతోపాటు అమెరికా, యుకె, సింగపూర్‌లకి చెందిన విదేశీప్రచురణ కర్తల భాగస్వామ్యంతో ఏర్పరిచే 1000పైగా పుస్తక్ స్టాల్స్ అక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

- అద్దేపల్లి శర్వాణి

బెజవాడ బుక్ ఫెయిర్

వాణిజ్య నగరంగా అభివృద్ధి చెందుతున్న విజయవాడలో రచయితలూ, సాహిత్యకారులు, పేరొందిన ప్రచురణ సంస్థలు 1989లో విజయవాడ బుక్ ఫెస్టివల్(విబిఎఫ్ఎస్)సొసైటీని ఏర్పాటు చేశారు. అప్పటి నుండి నేషనల్ బుక్ ట్రస్ట్(ఎన్‌బిటి) తరహాలో విబిఎఫ్ఎస్ స్వరాజ్యమైదానం(పిడబ్ల్యుడి గ్రౌండ్స్)లో 'విజయవాడ పుస్తక మహోత్సవం' పేరుతో బుక్ ఫెయిర్‌లని నిర్వహిస్తోంది. ప్రముఖ తెలుగు రచయితల శతజయంతి వేడుకలను ప్రధానాంశంగా పుస్తక ప్రదర్శనలు, చర్చాగోష్ఠి, విద్యార్థులకి వ్యాసరచనా పోటీలు నిర్వహించబడతాయి. ఈ ఏడాది 'నవ్యాంధ్ర పుస్తక సంబరాలు' పేరుతో నిర్వహిస్తున్న 28వ పుస్తక ప్రదర్శనల్లో ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్, ఎమెస్కో, నేషనల్ బుక్ ట్రస్ట్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్, కేంబ్రిడ్జ్ ప్రింటింగ్ ప్రెస్, సైంటిఫిక్ ఇంటర్నేషనల్ ప్రై.లి., పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, ప్రజాశక్తి, విశాలాంధ్ర ప్రచురణ సంస్థలతోపాటు ఇతర ప్రచురణ సంస్థలతో కలిపి దాదాపు 170 ప్రచురణసంస్థలు ఈ పుస్తక ప్రదర్శనలో భాగమయ్యాయి. తక్కువ స్థలం కారణంగా గత ఏడాది కంటే ఈ సారి తక్కువ స్టాల్స్‌ని ఏర్పాటుచేయాల్సి వచ్చినా ప్రజాదరణ మాత్రం ఎప్పటిలానే వుంది. మొత్తం 235 స్టాల్స్‌తో ఏర్పాటు చేసిన ఈ బుక్ ఫెయిర్ జనవరి 1 నుండి 11 వరకు నగరవాసులని అలరించనుంది.





రైతు పర్వం



కవిత్వం

ఎండని మోస్తున్న రైతు
చెమట చుక్కల్ని పండిస్తూ
చాలు చాలునా విచ్చుకున్న రైతు
విత్తు నుండి మొలక మెరిసేదాకా
మొలక నుండి ఫలం ఊగే దాక
వీచే గాలులు
నడిచే ప్రవాహాలు
లెక్కపెట్టిందే లేదు

దేహం ముక్కలుగా
చిట్లుతున్నట్లు
దళారీ రాబందులూ
ఎదురౌతున్నట్లు
వ్యాపారులు అదును కోసం
కొంగ నిద్ర నటిస్తున్నట్లు
ఏదీ నిదుర పట్టనివ్వడం లేదు

ఆకాశం చేతిలో ఉరుముతున్నట్లు
పిడుగులు బతుకుని అదుముతున్నట్లు
పంట ఖర్చులు ఎగురుతున్నట్లు
మౌనంగా రైతు కుదేలవుతుంటే
సేద్యం చేసే పంటలన్నీ
పూర్తి కాని కలలా
మిగిలిన నేలపై రైతు

సగం బతుకు వలసపోతూ
మోడుగా మిగిలిన రైతు
మట్టిలో కంది చెట్టులా
పాతుకుపోయినా
మిరప కారాలు
తగులుతూనే వున్నాయి
జొన్నసేలు ఊపుతూనే వున్నాయి
పత్తి ఆశలు తేలుతూనే వున్నాయి
ధాన్యం రాశులుగా ఎగరకుండా
ఒక నిలకడ కోసం
నాల్గు దిక్కుల్ని నల్లని ఆకాశాన్ని
భూమిని
గుప్పెట్లో బంధిస్తున్నా
రైతు పర్వం
అడుగు అడుగునా
కుదుపుతూనే వుంది

- గవిడి శ్రీనివాస్
07019278368

పాతాళ స్వరాలు

చీకట్లను చీల్చుకుంటూ
గుడిసెల్లోంచి వాళ్లు నడుస్తారు
దార్లు పాయలౌతాయి
పాయలు కర్తవ్యాలౌతాయి
కర్తవ్యాలు క్రియలౌతాయి!
రుగ్మతల్లో చిక్కి
వృద్ధాప్య బారిన గృహస్తులు
గుడిసెలకు కదలలేని కాపలాదారులు!
నిండుకుండ జలాశయం
వాళ్లను కేకలేస్తుంది
పంట కాలువల్ని వాళ్లు పొలాలకు మళ్ళిస్తారు
పైర్లు నీటికి ధన్యవాదాలు
తెలుపుతూ తలలూపుతాయి
తన్ను గొడ్రాలు చెయ్యనందుకు
తల్లి భారతి పొలాలకు
కృతజ్ఞతలు పలుకుతుంది!
బలిష్టంగా నిలబడ్డ కొండ వాళ్లను గర్జిస్తుంది
కొండ బండలై
బండలు ముక్కలౌతాయి
ముక్కలు భవనాలై
కొండకు ధన్యవాదాలు చెబుతాయి
కొండ గుండె బండకాదని
నిరూపించిన నిర్మాణాలకు
కొండ కృతజ్ఞతలు అర్పిస్తుంది!
నిద్రలేచిన సూర్యుడు
వాళ్ల వొంటిని కాల్చుతూ
ముఖాల్ని మాడ్చుతూ
రంగుల్ని మార్చుతూ నడుస్తాడు!
సూర్యుడు నిద్రించాక
వాళ్లు చీకట్లో తారాడుతూ
దారుల్ని వెతుక్కుంటూ గూటికి చేరి
కదలలేని రక్తసంబంధాల్ని
గుడ్డి దీపం వెలుగులో చూసుకుంటూ
శ్రమను నెమరేసుకుంటుంటే
'ఎద్దు చనిపోయింది ఎత్తుబడి చెయ్యాలంటూ
పెద్దాయన పాలేర్ని పంపాడు నాయనా'
గొంత బావిలోంచి తండ్రి మాటలు!

- అడిగోపుల వెంకటరత్నమ్
-9848252946

ఎత్తులమారి

చదరంగానికి 1500 ఏళ్ల చరిత్ర ఉంది. మూడు వేళ్ల క్రితం నాటిదని కూడా కొందరి వాదన. భారత్‌లోనే ఈ ఆట ప్రాణం పోసుకుందని చరిత్ర చెబుతుంది. దీనిని 'చతురంగ' అని పిలిచేవారు.

- కొన్ని దశాబ్దాల క్రితం మన దేశంలోని బెల్బిబ్ అనే రాజు తన ఆస్థానంలో తెలివైనవాడిగా పేరున్న సిస్సాతో బలంతో కాక తెలివితో ఆడే ఆటను రూపొందించమన్నాడు. సిస్సా 64 గడులపై భట, సైనిక, హయ, గజ బలాలతో సాగే ఆటను రూపొందించి చతురంగ అనే పేరు పెట్టాడనే నానుడి ఉంది. అది కూడా గోధుమ గింజలతో గణిత సమస్య నుంచి వచ్చిందని అంటారు.
- ఆంగ్ల భాషలో ముద్రించిన రెండో పుస్తకంలోనే చదరంగం గురించి ఉంది.



- చదరంగాన్ని ఒకప్పుడు రాజుల ఆటగానే పిలిచేవారు.
- 19వ శతాబ్దం ద్వితీయార్థంలో ఆధునిక చదరంగం పోటీలు (మోడ్రన్ చెస్ టోర్నమెంట్) ప్రారంభమయ్యాయి. మొట్టమొదటి వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్ 1886లో నిర్వహించబడింది.

డి రికార్డు సాధించాడు.

- చదరంగ ఒలింపియాడ్స్ ప్రతి రెండు సంవత్సరాలకొకసారి జరుగుతాయి.
- 1997లో అప్పటి ప్రపంచ ఛాంపియన్ అయిన గారీ కాస్పరోవ్, ఐబిఎమ్ సృష్టించిన డీప్ బ్లూ చెస్ ప్రోగ్రాముల మధ్య జరిగిన పోటీలో గారీ కాస్పరోవ్ ఓటమితో కంప్యూటర్ ప్రోగ్రామ్ అత్యంత శక్తివంతమైన మానవ ఆటగాడినే జయించగలదని నిరూపితమైంది.
- నలుగురు ఆడే చదరంగాన్ని 18వ శతాబ్దంలో కనిపెట్టారు. దీనిలో 180 గళ్ళు ఉంటాయి. దీనిలో ఇద్దరు ఒక జట్టు, ఇద్దరు ఒక జట్టు ఉంటారు.
- మొదట చెస్ ఆట భారత్ నుండి పర్షియాకి వ్యాపించింది. పర్షియా మీద దాడి చేసిన అరబ్బుల ద్వారా దక్షిణ ఐరోపాకి ఈ ఆట తెలిసింది.
- చెస్ ఆడటం వల్ల మేధాశక్తి, విజ్ఞాన పరిజ్ఞానం, వ్యూహాత్మకత పెరుగుతుంది.
- చదరంగ ఆటల పోటీలను 16వ శతాబ్దంలో ప్రారంభించారు. మొదటి అధికారిక ప్రపంచ చదరంగ ఛాంపియన్ టైటిల్‌ను విల్ హెల్మ్ స్టీనిజ్ 1886లో గెలుచుకున్నాడు.
- ప్రపంచంలోనే అతి చిన్న చెస్ బోర్డు 3.5 మి.మీ. పొడవు, 2.5 మి.మీ. వెడల్పుతో ఉంది. ఈ బోర్డుపై పెట్టే పావులు ఒక్కోటి 0.15 మి.మీ పొడవు, 0.3 ఎత్తు ఉంటాయి.
- సుదీర్ఘంగా జరిగే చదరంగం ఆటలో అత్యధికంగా 5,949 ఎత్తుగడలు ఉండవచ్చు.
- 1987లో విశ్వనాథన్ ఆనంద్ భారతదేశంలో మొదటి గ్రాండ్ మాస్టర్ అయ్యాడు. 2000, 2007, 2008, 2010, 2012 సంవత్సరాలలో ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచాడు.
- జర్మనీకి చెందిన డాక్టర్ ఎమాన్యేల్ లాస్కర్ 26 సంవత్సరాలకే ఎక్కువ సార్లు చాంపియన్ టైటిల్‌ను నిలబెట్టుకున్నాడు.

- ప్రపంచవ్యాప్తంగా 61 కోట్ల మంది క్లబ్బుల్లో, ఇంటర్నెట్‌లో జరిగే పోటీలలో ఆడుతున్నారు. 2011 నాటికి ప్రపంచవ్యాప్తంగా 60 కోట్ల మందికి చెస్ ఆడటం తెలుసు.
- చెస్ క్రీడపై రాసిన పుస్తకాలు 20 వేలకు పైగా ఉన్నాయి.
- చదరంగంలో వాడే 'చెక్‌మెట్' అనేపదం పర్షియన్ పదమైన 'షామట్' నుండి వచ్చింది. దీని అర్థం రాజు చనిపోయాడని.
- ప్రస్తుతమున్న ఆధునిక చెస్‌బోర్డు 1090లో యూరప్‌లో రూపుదిద్దుకుంది.
- మడిచే చెస్ బోర్డును క్రైస్తవ బోధకుడు 1125లో కనుగొన్నారు. చదరంగం ఆడటం నిషేధమనడంతో రెండు పుస్తకాలుగా చేసిన చదరంగపు బోర్డును దాచిపెట్టుకున్నాడు.
- రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో చదరంగ క్రీడాకారులు (1939–1945) కోడ్ బ్రేకర్ ఆటను ఆడారు. యుద్ధ వ్యూహాల రహస్యాలను ఛేధించారు.
- 1984లో జరిగిన చదరంగపు ఆటలో బ్రిటన్ క్రౌచ్ 43 సార్లు చెక్ పెట్టి వరల్డ్ రికార్డుకెక్కాడు.
- 1985లో ఎరిక్ నోపార్ట్ 68 గంటల్లో 10 నిముషాలకు ఒక ఆట చొప్పున 500 ఆటలు ఆడి రికార్డు సాధించాడు.



దుప్పటి

ఆత్మకూరు కామయ్య

7893129272



"ఎండుసేపలమ్మా! ఎండు సేపలు! కచ్చాళ్ళు. కరవాళ్ళు, తాటాకు సేపలు, మెత్తాళ్ళు, కూన్రొయ్యి పొట్టు...అన్నీ వుండయ్యమ్మా! అన్నీ వుండయి. పచ్చేపలు గూడా వుండయ్యమ్మా! పచ్చేపలు గూడా వుండాయమ్మ! పచ్చేపలు! సందవలు, సీదలు, మాగలు, వొంజరాలు, మొయ్యి బుడమలు, పచ్చిరొయ్యలు, ఎండ్రకాయలు..అన్నీ వుండయ్యమ్మా! అన్నీ వుండయి."

రాదారిలో 'బతుకుదారి' కోసం ..ఆ వీధిలో తాయారమ్మ వేస్తున్న కేకలవి. ఇరవైయ్యేళ్ల యవ్వన ప్రాయం నుంచి ఎనభైయ్యేళ్ల వార్ధక్య దశ వరకూ ఆమె బతుకు పోరుకు అవి కొనసాగింపులు.

నెల్లూరు పట్టణంలో అదొక చిరునగర్! ఆ ప్రాంతంలో మొదటి మిద్దె గట్టిన వాని పేరున ఆ నగర్ స్థిరపడింది. ఆ నగర్‌లో అదొక వీధి. ఆ వీధికి కూడా ఒకాయన పేరుంది. పై వాళ్లిద్దరూ సామాన్య జీవులకు వడ్డీలకు డబ్బులిచ్చి ధనవంతులయ్యారు. అలా అయ్యారు గాబట్టి వాళ్ల పేర్లను జనావాసాలకూ, వీధులకూ పెట్టుకున్నారు సొంతంగానే.

ఆ వీధిలో ఎండనక, వాననక ప్రతిరోజూ ఆ కేకలు పొద్దుటి పూట వినిపిస్తూనే వుంటాయి. ఆ వీధికి ఇరువైపులా ఎత్తయిన మిద్దెలు ధనవంతపు దర్జాలను ఒలకబోస్తూ వుంటాయి.

ఆ రోజున ఒక భవంతిలోనికి తనకు చిరపరిచితమైన తాయారు స్వరం సుమధురంగా వినిపించింది యజమానురాలు శ్రీమతి ఆండాళ్ శంకరానికి.

ఆ రోజు ఆదివారం. ముందస్తుగా అనుమతి లేకుండా 'పని పిల్ల' ఎగ్గొట్టేసింది. చేపల మార్కెట్టుకు పోయేవాళ్ళెవరు? అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తాయారు గొంతు తారక మంత్రం లాగయింది ఆండాళ్ శంకరానికి.

ఒక్క ఉదుటున పడక మీది నుంచి గెంతింది! టీవీ ఆపు చేసి వీధి వైపున్న కిటికీని తెరిచింది. తూర్పు దిక్కు నుంచి లావుపాటి చినుకుల్ని మోసుకొచ్చిన గాలి ఆండాళ్ శంకరం చెంప మీద చెళ్ళుమని కొట్టింది. ఇంటి మార్బుల్ ఫ్లోరింగును కూడా తడిపేసింది.

"అయ్యో! తుడవడానికి పనిపిల్ల గూడా లేకపాయె! ఇయ్యాల్నే దానికేం రోగమొచ్చిందో పనెగ్గొట్టి చచ్చింది. నంగనాచి ...! నెలకెన్ని నాగాలు బెట్టిద్దో లెక్కా పద్దూ లేకుండా! ఈ నెల్లో దాని జీతం కత్తిరిస్తాను." అని కసిగా అనుకుని అందుబాటులో ఉన్న ఫ్లోర్ క్లీనర్‌తో నేలను తుడిచింది అయిష్టంగానే!

"ఇప్పుడు చూడు! ఎంత తళతళమని మెరిసిపోతుందో బుజ్జిది మార్బుల్ ఫ్లోరింగు, ముద్దుగా!" అని మెచ్చుకుంది. మురిసిపోతూ లోలో పల్నే. వెంటనే సింహద్వారపు తలుపు తెరిచింది. గేటు గడియ తీసింది! గొడుగుతో వీధిలోకి పరిగెత్తింది. చెవిటి తాయారును చేజిక్కించుకుంది.

"ఒసే ముసిలిదానా! వాన్లో తడిస్తే జలుబు చేస్తుంది. జ్వరమొస్తుంది. ఛస్తావు. నువ్వు ఛస్తే నాకు చేపలెవరు తెచ్చిస్తారు.? ఛావు లోపలికి" అంటూ అసహ్యించుకుంటూనే చేపల గంపను దింపిందా నీటు గత్తె. తాయారమ్మ నెత్తి మీద బరువు నేలకు దిగింది.

వీధి వైపు చూసి "ఈ వాన్లో ఇంటి కెట్ట జేరాలయ్యా! శ్రీరామచంద్రా!" అనుకుంటూ సన్న సడితో గుబులు పడింది తాయారమ్మ.

"అంత బయపడేదానివి ఈ వాన్లో బడి రాకపోతే యియ్యాళ యింట్లోనే ముసుగుదన్ని పడుకోక పొయ్యావా?" అనింది ఆండాళ్ శంకరం గారు మాట వరసకి.

"ఒట్టి వాన గాదంట. గాలి వానంట! సముద్రం అల్లకల్లోలంగా వుండది. సూపిచ్చినారు టీవీలో." మాట్లాడుతూనే నాలుగు స్టీలు డేకిసాలు తెచ్చి తాయారు కెదురుగాబెట్టింది ఆండాళ్ శంకరం గారు.

'సందట్లో సడేమియ్యా' అన్నట్టు పక్కింటి పద్దమ్మ ఒక సత్తుగిన్నె తీసుకొని గొడుగులో వొచ్చిందక్కడికి.

"పాపిష్టి కళ్ళు దీనియి. తొల్చూరే, గంపలో చెయ్యి బెట్టేసద్దేమో? ఆండాళ్ శంకరం గారి మనసులో చిరాకు, చికాకు. వంట గదిలోకి వెళ్ళి పొడుగాటి గ్లాసు నిండా 'టీ' పోసుకొని వొచ్చి తాయారుకిచ్చింది.

పద్దమ్మకి సందివ్వకుండా చేపల గంపలో చేతులతో పాటు తలను గూడా సొంతం పెట్టేసింది ఆండాళ్ శంకరం గారు.

"తాయారూ! చేపలు చెడిపోలేదు గదా" అనింది.

"అదేంటండీ! ఆండాళ్ గారూ! మంచి చేపలన్నీ మీరే తీసేసుకుంటుండారు..! నాగ్గూడా మొయ్యి బుడమలు మిగిలించండి." పద్దమ్మకి బతిమిలాడు కొనక తప్పలేదు! ఆండాళ్ శంకరం గారు నాలుగ్గిన్నెలకి సరిపడా చేపల్నీ, రొయ్యల్నీ ఏరికడగా తీసి పెట్టుకొనింది.

"తాయారూ! నా పని పూర్తయింది. ఇంక వాటిని శుభ్రం చేసిచ్చే పని నీదే గదా? పద్దమ్మ పని కానివ్వు తొందరగా!" అనింది.

"ఆండాళ్ గారూ! తాయారమ్మ మీ కంటె పెద్దది గదా! ఆమెని తాయారమ్మా! అని పిలవొచ్చు గదా! అడిగింది పద్దమ్మ వురఫ్ పద్మావతి.

"పద్దూ! అని నిన్ను పిలుస్తుంటే నా కెంత ముద్దొస్తావో తాయారూ! అనడమే నా కిష్టం!" చెప్పింది ఆండాళ్ శంకరం. "ప్రేమకి చిన్న పెద్దా తేడాల్లేవు" అని గూడా చెప్పింది. "అందుకేనా మీ

'పేరును ఆండాళ్ గారుగా కట్ చేసి పిలిపించుకుంటున్నారు?" సందేహ నివృత్తి కోసం అడిగింది పద్దమ్మ.

"పిచ్చి మొద్దూ! నాపద్దూ! నా మొగుడు కోట్లు సంపాయిస్తున్నాడని నా పేరుగ్గూడా ఆయన పేరును ఫెవికాల్ వేసి అతికిచ్చుకోవాలి? నాకు నచ్చదు. అందుకే ఆండాళ్ శంకరం గారిని 'ఆండాళ్ గారు' గా కత్తిరించేశాను 'గారు' గౌరవం నాకుండ బన్లేదా? దబాయిస్తూ ఉపన్యాసం దంచేసింది ఆండాళ్ గారు.

"తాయారమ్మ! ఒక కిలో మొయ్యి బుడమలు పడవెయ్యి తక్కెట్లో! ధరెంత?" ఒక ఆదేశమూ, ఒక ప్రశ్నా జమిలిగా గుప్పించింది పద్దమ్మ.

"అమ్మా! మీకు తెలీని ధరలా? అదీ గాక తుఫాన్ల కాలం. రోజూ ఏట జరగదు. నేను మాత్రం బేరానికి అప్పు దెచ్చిందాన్నే గదా! నా కష్టం జూసి ఎంతో కొంత యియ్యండి." అన్నది తాయారమ్మ.

అదే తడవుగా కిలోకి ఒకటిన్నర కిలో బరువుండే చేపల్ని తీసి తక్కెడ సిబ్బిలో వేసింది పద్దమ్మ. తక్కెడ ఎన్నిసార్లు పైకి లేపినా చేపల తట్టునే మొగ్గు చూపిస్తా వుంది ముల్లు.

"అమ్మగారూ! యిట్టయితే, నేనూ నా బిడ్డలూ బతికినట్టే!" అంటూ తాయారమ్మ అదనపు చేపల్ని సిబ్బిలో నుంచి తీసి గంపలో వేసేసుకుంది. అప్పటికీ తక్కెడ సిబ్బిలో చేపలున్న పక్కకే మొగ్గు చూపుతూ వుంది ముల్లు.

పోనీలేమ్మా! తీసుకోండి! వంద రూపాయలు. తొందరగా యిప్పించండి. వాన మోపు జేస్తావుంది. నేనింటికెల్లిపోతా!" అనింది తాయారమ్మ జంకుతూనే.

"ఇయ్యాళ ఆదివారం గదే! బ్యాంకులకి సెలవు. రేపు రావూ! యిస్తాలే! నీ చేపల బాకీ ఎగ్గొట్టి ఐదంతస్తుల మేడ అమ్ముకొని వలసబోతామా?" అన్నది పద్దమ్మ, మొగ్గు చేపల్ని యివ్వలేదన్న కోపంతో.

"అయ్యో అంతంత మాట్లెందుకు తల్లీ! ఈ వాన ఎన్ని రోజులకి వొదలద్దో, ఏమో! మన పేణాలు నిలిపే నిళ్లనిచ్చే వాన ఎక్కువయితే 'ముదనష్టపువాన' అంటాం. గాలి ఎక్కువయితే 'పాడుగాలి' అని తిడతాం! ఇంతకీ నేననే దేందంటే మాకు కూటికి జరగాలగదా తల్లీ! అందుకని." దీన స్వరంతో సంజాయిషీ చెప్పుకొంది తాయారమ్మ.

చేపలదబర చేతికెత్తుకొని, గొడుగు తెరిచి కదిలింది పద్దమ్మ. మళ్లీ ఆగింది.

"తాయారమ్మా! ఇప్పుడు నీ వయసు ఎనభై దాటే వుంటది. నీ బిడ్డల్ని గూడా యింకా నువ్వే సాకాలా? అన్నీ అబద్దాలు చెప్తుండావు! నిజం చెప్పు" దొంగని నిలదీసిన ఆడ పోలీసు లాగా ఫోజిచ్చింది పద్దమ్మ.

"రామ! రామ! చెంగాళమ్మ తల్లి సాచ్చి! కలుగోళమ్మ సాచ్చి! నా కిద్దరు కొడుకులుండారు తల్లీ! వాళ్లకి పెళ్ళిళ్ళయి పిలకాయిలు గూడా వుండారు.

నా మొగుడు ఏటకి బొయ్యి తుఫాన్లో సముద్రంలో చిక్కుకుంటే ఆ తల్లి ఆయన్ని మింగేసింది. అప్పటికి నాకు ముప్పైయ్యేళ్ల వొయసు. అప్పటికే నాకు యిద్దరు మొగబిడ్డలు. ఈ వ్యాపారంతోనే వాళ్లని పెంచి పెద్దోళ్ళని చేసినాను.... అంటూ యింకా చెప్తుండగా అందుకొనింది ఆండాళ్‌గారు.

"పెద్దోళ్ళంటే బాగా దండిగా డబ్బుండే వోళ్ళని అర్థం. నువ్వు నీ కొడుకుల్ని 'పెద్దోళ్ళ' ని జేసినానంటివే, అట్టన గొడుదు." ఎనభైయ్యేళ్ల కాలం పాటు జనంతో తిరిగి, జనంతో మెలిగి, జనంతో మాట్లాడి రాటు దేలిన తాయారమ్మకి ఆ రోజున సరికొత్త భాష నేర్పింది ఆండాళ్ గారు.

"అయితే ఎట్టనాలమ్మా?" అడిగింది తాయారమ్మ.

"ఈ దెబ్బకి యీ 'పని ముండకి" గూడా అర్థమైయ్యుంటది నేను ఎంబిఎ చదివిన సంగతి." చంకలు గుద్దుకుంది ఆండాళ్ గారు.

"దీని బడాయి నేనెరగన్దా! ఉహూం!" పద్దమ్మ స్వగతం.

"నా ప్రశ్నకు నీ జవాబు రానేలేదు తాయారమ్మా!" పద్దమ్మ కుతూహలపు కోలాహలం 'హాలాహలం' లాగ దహించసాగిందామె పరజీవన పరాభవాల లాలసని.

"నా కొడుకులిద్దరికీ వాళ్ల నాయిన చెరోక రొండెకరాల పట్టా పొలం యిచ్చి సచ్చిపోయిండు. అది ఉప్పు నేలయినా వరి పైరు పండేది. తిండికి సరిపడా యేటా వొడ్ల గింజిలిచ్చేది. 'ఉరుమురిమి మంగళం మీద పడింద' ని రొయ్యల గుంటలొచ్చి నా కొడుకుల మీద బడ్డయి. బంగారం బండే భూముల్ని నా కొడుకులు రొయ్యల గుంటలుగా మార్చేసిన్రు....

చెప్పడం ఆపి పెద్దపెట్టున యేడుస్తూ కన్నీళ్లు కార్చసాగింది తాయారమ్మ. తాయారమ్మ కన్నీళ్లకి బయట కురిసే వానకీ తేడా లేకుండా అయింది.

వాననీళ్ళు చప్పగా వుంటాయి. కన్నీళ్ళు ఉప్పగా ఉంటాయి. "సరేలే! నీ యేడుపాపి, ఆ తరువాతే మయిందో తొందరగా యేడువు. 'పనిముండ' ఎల్లిపోయిందంటే ఆ చేపల్ని గూడా నువ్వే సుద్దం జెయ్యాల్సుంటది." హెచ్చరిక జారీ చేసింది పద్దమ్మ.

"ఏముందమ్మా ఏడవడానికి? టైగర్రొయ్యల్లో నాలుగు లక్షలు. వెనామీలో పది లక్షలు. వొడ్డీతో గలిపి ఇరవై లక్షల లాసుకి నాలుగెకరాలూ అప్పిచ్చినోళ్ళ పరమయినాయి. ఇప్పుడు ఆ పొలం ధర కోటి రూపాయిలు. నా బిడ్డలు పొలం పోగొట్టుకొని బజార్లో బికార్లుగా మిగిలిన్రు." ఆగింది తాయారమ్మ. ఆ తరువాత వాన వెలిసినట్టు నిశ్శబ్దం. నిజం వాన మాత్రం వెలవలేదు. పద్దమ్మ మెదడు పొరల్లోని పరనాశన కాంక్షా జ్వాల చల్లారింది.

తాయారమ్మ మొహం సూటిగా చూడరానిదిగా మారింది. కిరసనాయిలుతో తగలబెట్టుకున్న శరీరం... అంతా కాలి మొహం మాత్రం కాటకుండా మిగిలిపోయి కమిలిపోయినట్టుగా అయింది తాయారమ్మ మొహం.

సగం కాలిన శవాన్ని కాష్టం మీద నుంచి లాగి. నీళ్ళలో పారేస్తే ఉబ్బిన బొబ్బలతో మిగిలిన కళేబరపు మొహంలాగా మారింది తాయారమ్మ మొహం.

"రొయ్యల గుంటల్లో అందరూ కోట్ల

రూపాయలు సంపాయిస్తే నువ్వేమో, నీ కొడుకులు 'లాసై' పోయినారని అబద్ధాలు చెప్తుండావు" అనింది పద్దమ్మ.

తాయారమ్మని 'అబద్దాల కోరు'ని చెయ్యాలని పద్దమ్మ తాపత్రయం.

"చూడండి పద్మావతి గారూ! వ్యాపారాల్లో లాభాలొస్తాయి. నష్టాలు గూడా వొస్తాయి. వ్యాపార వ్యవసాయమైన రొయ్యల పెంపకంలోనూ అంతే! దండిగా డబ్బులుండే వాళ్ళయితే ఒకసారి నష్టపోయినా, రొండోసారో, మూడోసారో అసలూ, పిసరూ, లాభమూ, వొడ్డీలూ అన్నీ గుంజుకుంటారు ఆ భూమిలో నించే! అందుకే పునాదులు గెట్టిగా వుండాలని నేర్పిస్తారు ఎం.బి.య్యేలో, పునాదులంటే డబ్బుల మూటలు.

తాయారు కొడుకులికి పునాదుల్లేవు. సీడుకీ, ఫీడుకీ, కరెంటుకీ అన్నిటికీ అప్పులు చేశారు. దివాలా తీశారు. అంత చక్కటి వ్యాపార రహస్య పాండిత్యం తన తలలో వుందని తనకే తెలీదు ఆండాళ్ ఎం.బి.య్యే గారికి అప్పటి దాకా.

"ఆ తరవాత వాళ్ళ గతేమైందో నేను వినలేను గాని తల్లీ! ఈ చేపలు చెడిపోతాయి. వొస్తా! ఈ ముదరష్టపు వానొకటి.. దరిద్రం బట్టుకున్నట్టు పట్టుకొనింది." అనింది. తెరిచిన గొడుగు గాలికెగరసాగింది. 'యాదర' డబ్బుల్ని బీరువా లాకరులో భద్రం చేస్తున్నట్టుగా గొడుగు ఎగిరిపోకుండా భద్రం చేసుకుంటూ 'గేటవుట్!" అయ్యింది పద్దమ్మ వురఫ్ పద్మావతి.

తాయారమ్మ కన్నుల వెనకుండే కన్నీటి చెలమలు యింకిపోయి అరవైయ్యేళ్ళయింది.

"అబద్దాలు చెప్తుండాను! అబద్దాలు చెప్తుండాను! అంటూ పద్దమ్మ రెట్టించే తలికి తాయారమ్మ తలలోని మెదడులో సూక్ష్మనాడులు చలించాయి. ఆమె గుండె చెరువయింది. 'నది'అయింది.' సాగరమైంది.

తన నిజాయితీని శంకిస్తున్న లోకాన్ని ముంచెయ్యాలన్నంత కసితో ఆమె కన్నీటి ఉప్పెనలు అన్ని కట్టల్నీ తెంపేశాయి.

"ఆ పద్ది ముంద మాటలకేం గాని,'ఇదిగో యీ 'టీ, తాగు." అంటూ మళ్ళీ వేడి వేడి 'టీ, ని పొడుగాటి గ్లాసులో తెచ్చి యిచ్చింది తాయారమ్మకి ఆండాళ్ గారు. ఆ తరువాత తాను మునుముందుగా తీసి పెట్టుంచిన చేపల్ని, రొయ్యల్నీ ఒక సత్తు డేకిసాలోకెత్తి బాత్రూం వైపు నడిపించింది తాయారమ్మని.

మూడు గంటలపాటు శ్రమించి వాటిని కూరొండు కోవడానికి వీలుగా సిద్ధం చేసింది తాయారమ్మ. రొయ్య పప్పులు ఒక స్టీలు గిన్నెలోకి, పచ్చేపల ముక్కల్ని మిగిలిన మూడు గిన్నెల్లోకి చేపల పేర్లను బట్టి విడివిడిగా సర్దింది. గంపలో మిగిలున్న సరుకు తడవకుండా తంగేడాకునూ, ప్లాస్టిక్ కవరునూ కప్పింది.

"అమ్మా! ఇంక నేనెల్తాను." అన్నది ఆండాళ్ గారితో. బయటికి చూస్తే నెత్తిమీది ఆకాశానికి యెక్కడో పెద్ద చిల్లు పడినట్టు, ఆ చిల్లులో నుంచి 'నిలువు జలపాతం'లా వాననేల మీదికి దూకుతున్నట్టుగా వుంది.

ఆకాశం భూమికి అతుక్కునే తూర్పు దిక్కు నేల తల్లి కడుపును పగలకోసి తొవ్విన రాక్షసి బొగ్గు మొహంలా నల్లగా మారింది.

"ఎట్ట బోతావే బస్టాండుకి? మీ వూరికి బస్సులు పోతుండయ్యో! లేదో? రోడ్ల మీద ఆటోలు గూడా తిరడగం లేదు.. పోనీ ఈ రోజుకిక్కడ వుండి పోతావనుకుంటే అవుట్ హవుసును గూడా ఆయన గోడౌను చేసేసిండు." అన్నది ఆండాళ్ గారు.

అన్ని ప్రాణులకీ ప్రాణాలు నిలిపే వానకీ, గాలికీ... ఆ రోజెందుకో? ..ఎవరో, ఏ కారణం చేతో, రోజుల వొయిసుల పసి కందుల్ని వీధుల్లోని చెత్త కుప్పల్లోనే పారేస్తే.. ఆ పసిగుడ్లు బతికి వీధి బాలలుగా మారారు. బతకడానికి ప్రపంచీకృత సంక్లిష్ట సామాజిక వ్యవస్థతో అలుపెరుగని పోరాటం చేస్తున్నారు.'డార్విన్' సాక్షిగా!..అలాంటి వాళ్ళకి..

కని పెంచిన వాళ్ళపై కనికరం లేకనో, దరిద్రం చేతనో బిడ్డలు పట్టించుకోకపోతే బతుకు మీది తీపితో బిచ్చమెత్తుకోవడానికి గుడుల మెట్ల మీద బారులు తీరిన ముదుసళ్ళకి.. కుంటివాళ్లకి, గుడ్డివాళ్లకి.. తోపుడుబళ్లవాళ్లకి.. చెత్తకుప్పల్లో.. కాగితాలేరుకుంటున్న వాళ్ళకి.. రోడ్లమీద, పొలాలలో..దినకూలీలు చేసుకుంటున్న వాళ్ళకి.. కొంపలూ, గూళ్ళు లేని వాళ్లకి.. వీధికుక్కలకి..పిట్టలకి..వీధుల్లో బతుకుల దారులు వెతుక్కుంటున్న వేల...లక్షల తాయారమ్మలకీ..ఆ రోజు 'లయకాలం' సమీపించినట్టుంది ప్రకృతి ఘోష!

ఆండాళ్ గారు స్నానం చేసి, చీర మార్చుకొని, సెంటు కొట్టుకొని వొచ్చి "ఇదుగో వంద తీసుకో! మళ్లీ వచ్చినప్పుడు కొరవ ఇస్తాను. ప్రస్తుతానికి మంచి ఖరీదైన దుప్పటి ఇస్తాను చలిని కాస్తుంది." అంటూ లోపలికి వెళ్లింది.

ఆమె మామగారు చనిపోయిన్నాడు మూసేసిన పాత ట్రంకు పెట్టెను తెరిచింది. బయటవుంటే ఇంటికి అరిష్టమని అందులో దాచిన మామగారి కాశీ కంబళిని బయటికి తీసింది.

దానిని తీసుకొచ్చి తాయారమ్మ తల గూడా తడవకుండే విధంగా తాయారమ్మకు దుప్పటి కప్పింది ఆండాళ్ గారు. తాయారమ్మ మరేమీ మాట్లాడలేదు. గేటు దాటి రోడ్డున బడింది గంపతో సహా. ఆ మరు సెకనులో ఆండాళ్ గారి ఇంటి తలుపులూ, కిటికీలూ అన్నీ మూసుకున్నాయి.

ఆండాళ్ గారి ఇంటి లోపల టీవీ వాల్యూం పెరిగింది. రోడ్డు మీద వాన తాలూకు నీటి ప్రవాహపు లెవల్ పెరిగింది. ప్రవాహ వేగం పెరిగింది. తాయారమ్మ నడుస్తూ..నడుస్తూ... ప్రవాహం చేత నెట్టబడుతూ... నెట్టబడుతూ రోడ్డు మీద ఒకచోట మాయమైంది.

మరునాటి ఉదయానికి వాన ఆగింది. కొన్ని చెట్లు కూకటి వేళ్లతో సహా కూలిపోయాయి. కొన్ని చెట్ల కొమ్మలు, రెమ్మలకు తాగుబోతు మొగుళ్ళు పెళ్ళాలను వీపుల మీద పట్టలేగ గొట్టినట్టు, పట్టలు రేగిపోయాయి.

కరెంటు పునరుద్ధరింపబడింది. లోకల్ టీవీ ఛానల్స్ నోళ్ళు తెరిచాయి. "నిన్నటి గాలి వానలో నెల్లూరు రోడ్డు మీది 'మ్యాన్‌హోల్లో' ఒక మత్స్యకార వృద్ధ మహిళ పడిపోయినట్లు వార్త!.. శవం కోసం అధికార్లు గాలిస్తున్నారు. ఇప్పుడు మీరు చూస్తున్న విజువల్స్‌లో ఆమె చేపల గంప వుంది చూడండి! ఆమె 'దుప్పటి' నీళ్ళలో కొట్టుకొని పోతుండగా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు."

"అయ్యో నా దుప్పటి! మా మామగారి కాశీ కంబళి!" ప్రయత్నపూర్వకంగానే ఆ మాటలనేసి డైనింగ్ టేబుల్ వైపు నడిచింది ఆండాళ్ గారు, మానవత చచ్చిపోయిన సమాజపు భాగస్వామిగా.

కథలకు ఆహ్వానం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం స్నేహ కథలకు ఆహ్వానం పలుకుతోంది. మంచి కథలను ఎంపిక చేసి ప్రచురిస్తాం. కథ సమకాలీన పరిణామాలు, పరిస్థితుల నేపథ్యంగా వుండాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ రంగాల్లో చోటు చేసుకున్న, చేసుకుంటున్న విపరిణామాలను కథాంశంగా తీసుకోవచ్చు. ప్రగతిశీల చైతన్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే కథలకు ప్రాధాన్యత. మూఢ నమ్మకాలు పెంచేవిగా, ఏ సామాజిక తరగతిని ప్రత్యేకంగా నొప్పించేదిగా వుండకూడదు. మాండలికాలు ఉపయోగించినా కథన శైలి అందరికీ బోధ పడేలా వుండాలి. నవ్యత, వైవిధ్యం కలిగిన కథలకు ప్రత్యేక ఆహ్వానం.

నిబంధనలు

కథ నిడివి ప్రింటులో మూడు ఎ4 కాగితాల్లో వుండాలి. చేతిరాతలో అయితే 8 నుంచి 10 కాగితాల్లో వుండాలి. ప్రింటయినా, చేతిరాతైనా కాగితానికి ఒక వైపు మాత్రమే వుండేలా... జిరాక్స్ ప్రతిని పంపాలి. కథలను తిప్పి పంపడం వుండదు. పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు తప్పక రాయాలి. మా చిరునామా: స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, హౌస్ నెం. 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.

<u>మెయిల్ అడ్రస్:</u>

snehaweekly.praja@gmail.com

-ఎడిటర్

మధ్యతరగతి బతుకు దృశ్యం

ఏ కథైనా, ఏ ఇతర సాహిత్య ప్రక్రియ అయినా చుట్టూ ఉన్న సమాజం నుంచి ప్రేరణ పొందినదే. సమాజంలోని అన్యాయాలను అక్రమాలను గుర్తించి వాటిని ఎదురించే విధంగా ప్రజల్లో చైతన్యం నింపే కథలు కొన్నైతే, ఆయా ప్రజల మధ్య గల జీవన సంబంధాలను యథాతథంగా వివరించే కథలు మరి కొన్ని. ఏవి ఎలా ఉన్నా ఈ రెండు రకాలు సమాజానికి అవసరమే. తన చుట్టూ ఉన్న సమాజాన్ని పరిశీలించి, దాని పోకడలనూ, మనుషుల్నీ, వారి స్వభావాల్లోని వైవిధ్యాన్ని గమనిస్తూ బి.వి.శివ ప్రసాద్ రాసిన కథల సంపుటి 'సాదృశ్యం'. ఈ సంపుటిలో ఉన్న మొత్తం 18 కథలూ దేనికవే చదివిస్తాయి. ఈ సంపుటిలో మొదటి కథ 'స్వప్నం'. ఇది రచయిత స్వీయ గాథగా అర్థం చేసుకోవచ్చు. ఈ కథలోని ధీరజ్ పాత్ర ద్వారా కలలు కనడమే కాదు. వాటిని నిజం

సాదృశ్యం (కథాసంపుటి)
రచన: బి.వి.శివ ప్రసాద్
పేజీలు : 126,
ధర : 100 రూ/-
ప్రతులకు : రచయిత, అసోసియేట్ ప్రొఫెసర్ డోర్ నెం:4 ఎఫ్ 1, బొడ్డపాటి మాన్షన్ గుణదల, విజయవాడ-520004
సెల్ : 9848527109

చేసుకోవడానికి ఏం చేయాలో రచయిత వివరించడం బాగుంది. రెండో కథ 'సాదృశ్యం'. ఈ కథ చాలా ఇళ్లలో కన్పించే పరిస్థితికి దర్పణం. చదువుల్లో వెనుకబడిన విద్యార్థిని ఇతర తెలివైన విద్యార్థులతో పోల్చిచూడడం ఎక్కువగా జరుగుతూ ఉంటుంది. అయితే సాధారణ తెలివితేటలున్న విద్యార్థి కూడా తన వ్యక్తిగత ప్రతిభతో జీవన పయనాన్ని సాధించగలడని ఈ కథ స్పష్టం చేస్తుంది. 'ఉత్సవం' కథలో పేదరికానికి తోడు సామాజిక వివక్ష కూడా పసిమొగ్గల ప్రతిభా పాటవాలని ఎలా అణిచేస్తుందో వివరించారు. వయసులో పెద్దవారికి, వారి పిల్లలకు మధ్య తరాల అంతరాలను కొత్త కోణంలో 'యాత్ర' కథలో రచయిత విశ్లేషించారు. సాటి మనిషికి సాయం చేయడమే నిజమైన దైవ భావన అని 'దైవం మానుష రూపేణా' కథలో స్పష్టం చేసారు. ఇలా మిగిలిన కథల్లో కూడా విభిన్న స్థితిగతుల వాస్తవ చిత్రణ చదువరులను అలరిస్తుంది. ఈ సంపుటిలోని కథలన్నీ పాఠకుల అనుభూతిని గాఢం చేస్తాయి. సామాజిక వాస్తవాలను అవగాహనలోకి తీసుకొస్తాయి. ముఖ్యంగా ఆహ్లాదంగా చదివిస్తాయి. ఇటీవలి కాలంలో వచ్చిన మంచి కథల సంపుటాల్లో ఇదొకటిగా నిలుస్తుంది.

- బెందాళం క్రిష్ణారావు

స్త్రీ పురుషుల ఆలోచనల్లో వైరుధ్యాలు

ఈ సంకలనంలోని కథలన్నీ స్థూలంగా స్త్రీ పురుషుల ఆలోచనల్లో గల వైరుధ్యాల చుట్టూ అల్లుకున్నాయి. ఇవి చాలా వరకు స్త్రీ దృష్టి కోణం నుంచి వచ్చాయి. రచయిత్రి పరిమళా సోమేశ్వర్ కళాశాలలో ఉపన్యాసకురాలు కూడా కావడంతో చాలా కథలు విద్యార్థినులు, అధ్యాపకులు, రచయితల చుట్టూ పరిభ్రమిస్తుంటాయి. ఇందులో 1965-75 మధ్య కాలంలో రచించిన మొత్తం 42 కథలున్నాయి. సమాజంలోని వివిధ అంశాలను ఇతివృత్తాలుగా గ్రహించడంతో ప్రతి అంశం భావస్ఫోరకంగా ఆకట్టుకుంటుంది. ఒక ఉద్యోగిని రచయిత్రి అయితే.. ఆ కథలో ఆమె జీవితాన్ని వెతికే పాఠకులకు ఆమె జవాబు చెప్పలేకపోయే దయనీయ పరిస్థితిని 'రచయిత్రి' కథలో ఆసక్తిగా తెలియపరిచారు. కులాంతర వివాహానికి ఇష్టపడని తండ్రి తనను ఆయన మేనల్లుడికి ఇచ్చి పెళ్లి చేశాడు. ఇప్పుడు ఆమె తన కూతురు మతాంతర వివాహానికి సిద్ధపడగా కాదు కూడదని తన భర్త భీష్మించుకు కూర్చున్నాడు. చివరకు తన కూతురు చెప్పాపెట్టకుండా జార్జితో పెళ్లి చేసుకుని వెళ్లిపోవడంతో తనప్పట్లో చేయలేని సాహసాన్ని తన కూతురు చేసినందుకు ఆ తల్లి ఆనందపడడాన్ని 'పంజరం' కథ చెబుతోంది. ఆమె రచనలు అద్భుతంగా ఉండడంతో ఉత్తరాల ద్వారా ఆమెను ప్రేమిస్తాడు విజయ్. చివరకు ఇద్దరు కలుసుకోవాలని నిర్ణయించుకుంటారు. ఆమె కోసం అతను రెండొందల మైళ్లు ప్రయాణించి వెళ్తాడు. తీరా ఆమె అందవిహీనంగా ఉండడంతో పెళ్లి తిరస్కరించిన ఆ మగవాడి బుద్ధికి 'మరీచిక' కథ అద్దం పడుతుంది. క్లాస్‌మేట్ అయిన అక్కను కాదని మెడిసిన్ చదివే మూర్తి తనను పెళ్లి చేసుకుంటానన్నాడని అక్క తనకు చెబుతుంది.



పరిమళా సోమేశ్వర్ కథలు
పేజీలు : 460
వెల : 280
ప్రతులకు : నవచేతన పబ్లిషింగ్ హౌస్, నవచేతన బుక్ హౌస్ విశాలాంధ్ర బుక్ హౌస్ ప్రజాశక్తి బుక్ హౌస్ నవ తెలంగాణ బుక్ హౌస్

అప్పటికే మనసులో అతన్ని ఇష్టపడుతున్న చెల్లి ఆనందంతో అవాక్కవడం 'నన్ను ప్రేమించవూ' కథ ఆమె స్వభావాన్ని పరిచయం చేస్తుంది. తిరుగుబోతు యువతితో స్నేహం చేసిన తన భార్య కూడా అలాంటిదేనని అనుమానించి వదిలివేసి భర్త వేరే పెళ్లి చేసుకోగా.. ఏ పాపం ఎరుగని భార్య పడే మనోవ్యధను రచయిత్రి 'తప్పెవరిది' కథలో హృద్యంగా మలిచారు. భార్య రచయిత్రి అయితే సమాజంలో భర్తకు ఎదురయ్యే ఇబ్బందికర పరిస్థితులను 'రచయిత్రి భర్త' కథలోనూ... భర్త కవి అయితే ఆడవారి గురించి చేసే వర్ణనలతోపాటు, ఆయన అభిమాని అయిన యువతితో మాట్లాడడం సహించలేక అలిగి మంచం పట్టే భార్య మనోవేదనను 'కవిపత్ని' కథలోనూ వైవిధ్యంగా చిత్రించారు. సినిమా పిచ్చితో భర్తను వదిలేసి వెళ్లిన వెంకటసుబ్బమ్మ సీతగా పేరు మార్చుకుని సినిమాల్లో పతివ్రత పాత్రలు వేస్తూ పేరు తెచ్చుకుంటుంది. అయితే ఈ పాత్రలు వేస్తున్నపుడల్లా భర్తను దగా చేసి వచ్చిన దానివని ఆమె అంతరాత్మ ప్రశ్నిస్తుండడంతో ఆ ప్రముఖ నటి ఆత్మహత్య చేసుకోవడాన్ని 'సినీ పతివ్రత' కథలో చిత్రించారు. పతివ్రతలకు సైతం పాపం అంటగడుతూ సంచలన కథలు రాయడంతో పాటు పురుష ద్వేషిగా కూడా మారడంతో ఓర్పు నశించిన భర్త ఆ రచయిత్రికి విడాకులు ఇస్తాడు. దీంతో ఆమె అహం దిగిపోయి ఒంటరి కావడాన్ని 'కీర్తి కండూతి' కథలో కళ్లకు కట్టారు. మిగిలిన కథలు కూడా భిన్న పార్శ్వాలను చూపుతాయి.

- టి.డి.ప్రసాద్

సేవా

తండ్రి లేని ఆడపిల్ల పెళ్లి కష్టాలేంటో చూసే ఉంటారు. తోబుట్టువులకి తల్లికి అండగా నిలిచి బతుకు పోరాటంలో గెలిచినా వివాహం విషయంలో వాళ్లు ఓడిపోవడం వినే ఉంటారు. ఎక్కడ ఇంటి బాధ్యతలు మీద పడిపోతాయనే భయంతో వెనకడుగు వేసే మగమహారాజులున్నారు. గుజరాత్ భావ్‌నగర్‌లో ఇలాంటి ఘటనే జరిగింది. కానీ అది ఆ ప్రాంతంలోని తండ్రి లేని ఆడపిల్లలకు ఓ దత్త తండ్రినిచ్చింది. పెళ్లి పీటల వద్దే కాదు ఇంటి బాధ్యతల్లోను నేనున్నాననే అండను అందించింది. సూరత్‌కి చెందిన మహేష్ సవానికి మహేష్ పాపా అని పేరు. 'తండ్రి' పదం ఇంటి పేరుగా మార్చేసింది అతడి సంకల్పం. ఆ ప్రాంతంలో చాలామంది తండ్రి లేని ఆడ పిల్లలకు పెళ్లిళ్లు జరిపిస్తున్నాడు. పెద్ద దిక్కుగా ఆదరిస్తున్నాడు. మిత్రుడి కూతురి వివాహంతో మొదలైన సంకల్పం 472 మంది వేర్వేరు కులాలు, మతాలు, ప్రాంతాలకు చెందిన అమ్మాయిల కళ్యాణాలకి చేరుకుంది. ఆ బిడ్డల్లో ఎవరికి కష్టమొచ్చినా అతడి ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయి.

ఈ నాన్న మనసు వెన్న

గుజరాత్‌లోని రపార్ధా గ్రామంలో కట్టుబాట్లు, సంప్రదాయాలు కాస్త ఎక్కువనే చెప్పాలి. అక్కడో సామాన్య కుటుంబానికి చెందిన అమ్మాయే విశ్వ వఘ్ను. అదే ప్రాంతానికి చెందిన అబ్బాయితో తన వివాహం నిశ్చయమైంది. పెళ్లి తేదీ దగ్గర పడడంతో వివాహ ఏర్పాట్లతో ఆ ఇల్లు సందడిగా ఉంది. ఇంకా పెళ్లి వారం రోజులనగా ఆ కుటుంబంలో అనుకోని ఓ విషాద ఘటన చోటుచేసుకుంది. షుగరు వ్యాధి కారణంగా విశ్వ తండ్రి మరణించాడు. ఆ విషాదం దిగమింగుకోకుండానే మరో దుర్వార్త విశ్వ ప్రపంచాన్ని కుదిపేసింది. జీవితాంతం తనకి తోడునీడగా నిలబడతాడనుకున్న వ్యక్తితో తన వివాహం రద్దయింది. ధైర్యాన్ని కూడకట్టుకుని కుటుంబ బాధ్యతనీ భుజానికెత్తుకుంది. అప్పటికి ఆమె వయసు 19 ఏళ్లు. చిన్న వయసులోనే పెద్దరికాన్ని భుజాలకెత్తుకుని కుటుంబానికి ఆసరాగా మారిన విశ్వ వివాహం, భవిష్యత్తు గురించి తల్లి చాలా రోజులు దిగులుపడేది. మిత్రుడి ఇంటి విషయం తెలుసుకున్న మహేష్ సవానీ విశ్వ పెళ్లి కోసం దత్త తండ్రిగా మారాడు. దగ్గరుండి పెళ్లి పనులన్నీ చేయడంతో పాటు తన బిడ్డగా ఆమెను ఆదరించాడు. మహేష్ సూరత్‌కి చెందిన ఒక వ్యాపార వేత్త. తనకి ఇద్దరు సంతానం అబ్బాయిలవడంతో కుటుంబంలో ఆడ పిల్లలేని లోటుతో మథనపడేవాడు. ఆడ పిల్లని దత్తు తీసుకోవాలనుకున్న తన ఆలోచనకి బంధువులు అడ్డు చెప్పారు. ఆడ పిల్ల లేదనే లోటు విశ్వ రూపంలో తీరిపోయింది. ఈ మంచి పని చేసేందుకు సమాయత్తమవుతున్నపుడు చాలా మంది... ఆడపిల్లల ఆలనా పాలనా చూడడం అంత తేలికైన విషయమేం కాదని, అనవసరమైన బాధ్యతని నెత్తిన పెట్టుకోవద్దనీ మహేష్‌ను వారించారు. కానీ బాధ్యతల బరువు కన్నా ఆప్యాయతల బరువు ఆయన మనసుకు హత్తుకుంది. అప్పగింతలపుడు విశ్వ మహేష్‌ను పట్టుకుని రోదించినపుడు గుండె తడిపెట్టింది. మరో ఆడపిల్ల కళ్యాణాన్ని తండ్రిగా జరిపించాలనే ఆలోచన మనసులో స్థిరపడిపోయింది. విశ్వకి ఎలా అయితే మంచి సంబంధం కుదిర్చాడో, పెళ్లి ఖర్చులు, కానుకలు, నగలు, సారె, కొత్త కాపురం వస్తువులు ఎలా కొనిచ్చాడో అలా మిగతావారికి వివాహాలు చేయడం ప్రారంభించాడు. ఆర్థికంగా స్థిరపడటంతో ఇద్దరూ మగబిడ్డలే కావడంతో వారూ తండ్రి చేసే పనికి అండదండలయ్యారు. 2008లో విశ్వ తొలి ఆడబిడ్డగా మారితే ఇప్పుడు మహేష్‌కు దాదాపు 700 మంది అమ్మాయిలున్నారు. మొదట్లో ఒక్కో ఆడ పిల్లకి పెళ్లి చేసేవాడు. ఆయన గురించి తెలిసి చాలామంది సాయం కోరడంతో వారంలో ఐదారు పెళ్లిళ్లు పెట్టుకునేవాడు. తర్వాత సమయం వీలు పడక 2012 నుంచి ఒకేసారి సామూహిక వివాహాలు జరిపిస్తున్నాడు. ఇలా పోయిన ఏడాది డిసెంబర్‌లో 272 మందికి కళ్యాణం చేయించాడు. ప్రతి ఏటా డిసెంబర్ 25న తన సొంత పాఠశాల పి.పి సవానీ ఇంటర్నేషనల్ స్కూలే వివాహ వేదిక.



సాయం దుర్వినియోగం కాకుండా, ఇబ్బందులు లేకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటాడు. తగిన వరుడిని అమ్మాయే ఎంపిక చేసుకున్నా తను చూపించిన సంబంధం ఇష్టపడినా పెళ్లి ఏర్పాట్లు మొదలెడతాడు. జరిగే ప్రతి పనిని దగ్గరుండి తనే చూసుకుంటాడు. పెళ్లి జరిపించగానే తమ బాధ్యత తీరిపోయిందనుకుంటే అది పొరపాటే. అమ్మాయిలు అత్తవారింట్లో ఎలా వున్నారనే విషయాలని ఎప్పటికప్పుడు తెలుసుకుంటాడు. సమస్యలుంటే పరిష్కరిస్తుంటాడు. ప్రతి ఆదివారం, పర్వదినాల్లో కానుకలతో అమ్మాయిల మెట్టినింటికి వెళ్లి వాళ్ల గురించి తెలుసుకుంటాడు. మహేష్ పాపాను చూడాలనుకే వారు కూడా తన ఇంటికి వచ్చిపోతుంటారు. మహేష్ భార్య వారికి ఏ లోటూ లేకుండా చూసుకోవడంతోపాటు కాన్పు సమయంలో అయ్యే ఖర్చులు, సహకారాన్నీ అందిస్తారు. ప్రతి పితృ దినోత్సవం నాడు తనని గుర్తుంచుకుని ఇంటికొచ్చి మరీ శుభాకాంక్షలు చెప్పి ఆప్యాయతలతో ముంచేస్తారు. సామూహిక వివాహ ఏర్పాట్లలో వధువు తరపు బంధువులతో పాటు గతంలో తను వివాహం జరిపించిన జంటలూ సాయపడతారు. కొత్త వధువుల అలంకరణలో వారూ భాగమవుతారు. షాపింగ్‌ల బాధ్యతని తీసుకుంటారు. తమలా కొత్త దంపతులూ కలసిమెలసి వుండేలా దీవిస్తారు. ఒక మంచి కారణంతో సూరత్‌లో ప్రారంభమైన ఈ కొత్త సాంప్రదాయం ఇప్పటికే ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపింది. ఆ వెలుగుల్లో అవే సామూహిక వివాహాల్లో గతేడాదే తన ఇద్దరి కొడుకుల పెళ్లిళ్లు కలిపి చేసేశాడు. ఇప్పుడు ఆడబిడ్డలే కాదు కోడళ్లు మహేష్ ఇంటికి మరింత కళను తెచ్చారు.

మినపప్పు జంతికలు

కావాల్సిన పదార్థాలు

మినపప్పు–1 గ్లాసు
బియ్యం–4 గ్లాసులు
నువ్వుల పప్పు–5 చెంచాలు
పెరుగు
మీద మీగడ–5 చెంచాలు
ఉప్పు–తగినంత
కారం–3 చెంచాలు
నూనె–అరకిలో

తయారీ విధానం

ముందుగా మినపప్పుని కడిగి ఎండబెట్టాలి. బియ్యాన్ని కూడా బాగా కడిగి ఎండబెట్టాలి. తర్వాత ఎండిన మినపప్పుని దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. బియ్యాన్ని కూడా వేయించాలి. ఈ రెండింటిని కలిపి పిండి పట్టించాలి. తర్వాత పిండిలో ఉప్పు, కారం,

నువ్వులపప్పు, మీగడ, కొంచెం కాచిన నూనె వేసి బాగా కలిపి తరువాత నీళ్లు పోసి గట్టిగా కలుపుకోవాలి. తర్వాత పెద్ద రంధ్రాలున్న జంతికల ప్లేటును జంతికల గొట్టంలో పెట్టి కలిపి ఉంచిన పిండిని అందులో పెట్టుకోవాలి. తర్వాత స్టౌపై బాణలిలో నూనె వేడి చేసి అందులో రౌండుగా రెండు చుట్లు తిప్పాలి. కొంచెం సన్నమంట మీద దోరగా బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. అంతే మినపప్పు జంతికలు రెడీ.

నువ్వుల అరిసెలు



కావల్సిన పదార్థాలు

నువ్వులు–పావు కప్పు
బియ్యం–ఒక కేజీ
బెల్లం–ముప్పావు కేజీ
నూనె–వేయించడానికి తగినంత
నీరు–ఒక కప్పు

తయారీ విధానం

బియ్యాన్ని శుభ్రంగా కడగాలి. మళ్లీ మంచి నీళ్లుపోసి 6 గంటల సేపు నానబెట్టాలి. తర్వాత నానిన బియ్యాన్ని పల్చటి వస్త్రంమీద పోసి కొద్దిగా తడి ఆరనివ్వాలి. కొంచెం తడిపొడిగా ఉండగానే పిండి మెత్తగా పట్టించుకుని పిండి ఆరిపోకుండా మూత పెట్టుకోవాలి. బెల్లాన్ని బాగా మెత్తగా దంచి ఒక పాత్రలో వేసి అందులో ఒక కప్పు నీళ్లు పోసి స్టౌమీద సన్నని మంటపై పెట్టాలి. తర్వాత దానిని గరిటెతో కలుపుతూ ముదురుపాకం వచ్చేవరకు ఉంచాలి. పాకం రాగానే స్టౌమీద నుండి దించి ఒకరు గరిటెతో పాకాన్ని తిప్పుతుంటే మరొకరు పిండిని అందులో పోయాలి. పిండి ఉండలు కట్టకుండా జాగ్రత్తగా త్వర త్వరగా గరిటెను తిప్పాలి. సరిపడినంత పిండి పోసి అది ఆరిపోకుండా మూత పెట్టుకోవాలి. తర్వాత పిండిని చిన్నచిన్న ముద్దలుగా చేసుకొని ఒక పాలిథిన్ కవరు మీద చేతితో గుండ్రంగా వత్తుకొని పెట్టుకోవాలి. తర్వాత బాణలిలో నూనె పోసి స్టౌపై పెట్టాలి. నూనె వేడి కాగానే అందులో వత్తి పెట్టుకున్న అరిసెలను వేయాలి. అవి బంగారు రంగులోకి వచ్చేంతవరకు వేయించి తీసి వాటిని ప్రెస్ చేసే దానితో నొక్కాలి. తర్వాత వాటిని నువ్వులలో వేసి వత్తితే అరిసెలు రెడీ.

కరకజ్జం

కావాల్సిన పదార్థాలు

శెనగపిండి–గ్లాసు
బెల్లం పొడి–గ్లాసు
నూనె–వేయించేందుకు సరిపడా
ఉప్పు–కొద్దిగా
నెయ్యి–రెండు చెంచాలు

తయారీ విధానం

శెనగపిండిలో కొద్దిగా ఉప్పు వేసుకుని నీళ్లు పోసి జంతికల పిండిలా గట్టిగా కలపాలి. బాణలిలో నూనె పోసి స్టౌపై పెట్టి వేడి చేయాలి. తర్వాత శెనగపిండి ముద్దను జంతికల గొట్టంలోకి తీసుకుని కాగుతోన్న నూనెలో జంతికల్లా వేసి బంగారు రంగు వచ్చేదాకా వేగించి తీయాలి. మరో గిన్నెలో బెల్లం పొడి తీసుకుని అది మునిగేలా నీళ్లు పోసి స్టౌపై పెట్టాలి. తర్వాత బెల్లం కరిగి ఉండపాకం వచ్చాక వేయించుకు పెట్టుకున్న జంతికల్ని చిన్న ముక్కల్లా చేసి అందులో వెయ్యాలి. ఒక నిమిషం తరువాత స్టౌ ఆపేయాలి. తర్వాత పాకం పూర్తిగా జంతికలకు పట్టేలా కలిపి నెయ్యి రాసిన పళ్లెంలోకి ఈ మిశ్రమాన్ని తీసుకోవాలి. కొంచెం చల్లారాకా ముక్కల్లా వస్తాయి. అంతే తియ్యతియ్యని కరకజ్జం రెడీ.

బొమ్మ అతికిద్దాం

చింటూకి ఈ మధ్య అల్లరి మరీ ఎక్కువైపోయింది. మొసలి బొమ్మను కత్తిరించి అతికించకుండా వెళ్లిపోయాడు. ఇక్కడిచ్చిన బొమ్మ ఆధారంగా మీరు దాన్ని జాగ్రత్తగా అతికించేయండి.



రంగులు అద్దండి

కనిపెట్టండి

బన్నీ వాళ్ల డైనింగ్ హాల్లో వాళ్ల అమ్మకి కనిపించకుండా కొన్ని వస్తువులు, పండ్లని దాచిపెట్టాడు. అవెక్కడున్నాయో కనిపెట్టి సున్నాచుట్టేయండి.



బొమ్మను పూరించండి

మీకు బొమ్మలు గీయడమంటే ఎంతో ఇష్టం కదూ! మీ కోసం ఆర్టిస్ట్ అంకుల్ గుడ్లగూబ బొమ్మని ఎలా గీయచ్చో ముందుగా ఇక్కడ గీసి వుంచాడు. మీరు మిగిలిన భాగాన్ని జాగ్రత్తగా పూర్తిచేయండే!



Winter Fun

M	I	T	S	H	O	V	E	L	C	O	M
F	R	E	E	Z	E	B	O	O	S	K	I
L	C	S	K	A	T	E	P	H	L	S	T
A	I	C	E	P	L	C	L	A	K	N	T
K	T	A	X	B	B	O	O	T	S	O	E
E	Q	R	S	L	D	L	W	B	X	W	N
H	A	F	S	L	E	D	C	O	D	L	S

Bots	Ice	Skate
Cold	Mittens	Ski
Flake	Plow	Sled
Freeze	Scarf	Snow
Hat	Shovel	

పదాలు గుర్తించండి

పిల్లలూ! మీ కోసం చలికాలానికి సంబంధించిన కొన్ని పాదాలను ఇక్కడుంచాం! పైనున్న అక్షరాల పట్టికలో అవెక్కడున్నాయో గుర్తించి పెన్నుతో మార్క్ చేయండి.

చుక్కలు కలపండి



భిన్నమైనదేది

ఇక్కడ నాలుగు వరుసల్లో కొన్ని బొమ్మలనుంచాం. వాటిలో ఒక భిన్నమైన బొమ్మ ఉంది. అదెక్కడుందో కనిపెట్టి సున్నాచుట్టేయండి.

వైల్డ్ టర్కీ



పిల్లలూ మీకు చాలా రకాల పక్షుల గురించి తెలుసు కదా.... మరి వైల్డ్ టర్కీ పేరెప్పుడైనా విన్నారా...?

⇨ ఇవి ఉత్తర అమెరికాలోని అటవీ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తాయి.

⇨ భూమిపై వీటి ఉనికి 10మిలియన్ సంవత్సరాలుగా గుర్తించారు.

⇨ టర్కీల పెంపకం మొట్టమొదట మెక్సీకోలో మొదలై 16వ శతాబ్దంనాటికి యూరప్‌కి చేరుకుంది.

⇨ ముదురు ఎరుపు, పసుపు పచ్చ రంగుల కలయికతో వుండే ముఖ భాగం, పదును తేలిన ముక్కుతో వుంటాయి.

⇨ శరీరంపై అరలు అరలుగా ముదురు నలుపు, గోధుమ, బూడిద రంగులతోపాటు ఆకుపచ్చ, రాగి, బంగారు రంగుకలబోతగా వుండే ఈకల్ని కలిగుంటాయి. విసనకర్ర ఆకారంలో వుండే తోక భాగంతో ఇవి మరింత ప్రత్యేకంగా కనిపిస్తాయి.

⇨ ఇవి శరీరంపై 5 నుండి 6 వేల ఈకల్ని కలిగుంటాయి. .

⇨ మగ టర్కీలని టామ్, గాబ్లర్ అని పిలుస్తారు.

⇨ 5-11కె.జిల బరువుండే టామ్‌ల ఛాతి భాగంలో గడ్డాన్ని పోలిన నల్లని ఈకలుంటాయి.

⇨ పెంపుడు పక్షులుగా వుండే ఆడ టర్కీలని 'హెన్' అంటారు.

⇨ ఇవి మగపక్షుల కంటే రెండింతల బరువుని కలిగుంటాయి. అయితే పచ్చికబైళ్లు, అటవీ ప్రాంతాల్లో వుండే హెన్‌లు 2.5-5.4 కె.జిల బరువుంటాయి.

⇨ అధిక శరీర బరువుని కలిగున్నా ఇవి ఎగురుతూ గంటకి 55 మీటర్ల చొప్పున ప్రయాణించగలవు.

⇨ నేలపై గంటకు 25 మైళ్ల వేగంతో నడుస్తూ ఆహారాన్ని సేకరించుకుంటాయి.

⇨ తక్కువ వినికిడి శక్తిని కలిగుండే టర్కీల కంటి చూపు అధికంగా వుంటుంది.

⇨ పగటి పూట వంద గజాల దూరంలో ఉన్న వాటినీ, అన్ని రంగుల్నీ చూడగలిగిన ఈ పక్షులు రాత్రి వేళల్లో అతి తక్కువ చూపుని కలిగుంటాయి.

⇨ అన్ని పక్షులలా ఇవి వాసనని పసిగట్టలేకపోయినా మంచి రుచిని ఇట్టే పట్టేస్తాయి.

⇨ వేటగాళ్ల నుండి తప్పించుకునేందుకు కొన్ని వైల్డ్ టర్కీలు రాత్రి సమయాల్లో తక్కువ ఎత్తులో వుండే చెట్లకొమ్మలపై సేదతీరుతుంటాయి.

⇨ ఇవి పరాన్న జీవులే అయినా గింజలు, బెర్రీలు, చిన్న చిన్న కీటకాలు, పళ్లని ఎక్కువగా తీసుకుంటాయి.

⇨ థ్యాంక్స్ గివింగ్ ఫీస్ట్‌లో వీటిని ఆహారంగా తీసుకునే అలవాటు తూర్పు అమెరికా స్థానిక తెగల ద్వారా వచ్చినదే.

⇨ రకూన్లు, వేటగాళ్ల బారిన పడి ఇవి ప్రస్తుతం అంతరించిపోతున్న జాతిగా గుర్తించబడ్డాయి.

పదవికాసం - 48

కూర్పు: రావెళ్ళ

1		2		✿	3	4		5
	✿		✿	6	✿		✿	
7		✿	8			✿	9	
	✿	10	✿		✿	11	✿	
✿	12			✿	13			✿
14	✿		✿	15	✿		✿	16
17		✿	18			✿	19	
	✿	20	✿		✿	21	✿	
22				✿	23			

ఆధారాలు

అడ్డం

1. వినతి పత్రం (4)
3. ఒక సమాసం (4)
7. చెరగడానికి పనుకొచ్చేది (2)
8. జారడం (3)
9. యజ్ఞ(2)
12. పన్నెండులో మూడో వంతు(3)
13. నోము దారాలు (3)
17. సొమ్ము (2)
18. అమితంగా మాట్లాడడం (3)
19. నిర్బంధం (2)
22. కుడి నుండి సగటు (4)
23. తగిన సమయం మించిపోవడం (4)

నిలువు

1. ఒడ్డుకు చేరు (4)
2. ఖద్దరు (2)
4. హోమం (2)
5. మంచుగడ్డఖండం (4)
6. నక్షత్ర కవి (3)
10. బాగా పరుగెత్తితే వచ్చేది (3)
11. కొందరు కోపంతో మిరియాలతో కలిపి నూరతారు (3)
14. పొట్టివాడు కాదు(4)
15.... పెరుమాళ్ళకెరుక(3)
16. ఇతరులకు సేవ చేయడం (4)
20. ఒక మత్తు పానీయం (2)
21. విషం సగమే మిగిలింది (2)

సుడోకు

5	6			7	3	8		
	3	7	4		8		1	
		4				7		
	1			4			6	
2		3		6	9			5
1			5				2	
	5		9	2	6	4		
	4			3				

గతవారం జవాబులు

5	7	3	4	6	8	1	9	2
9	6	1	7	3	2	4	8	5
8	2	4	9	5	1	7	3	6
2	4	9	8	1	6	3	5	7
6	1	5	2	7	3	8	4	9
3	8	7	5	9	4	2	6	1
4	9	6	1	8	7	5	2	3
1	3	2	6	4	5	9	7	8
7	5	8	3	2	9	6	1	4

1 అ	న	2 లం	✿	3 చి	త్ర	4 లే	ఖ	5 నం
ను	✿	బం	✿	6 రు	✿	ది	✿	దు
6 క	న్ను	✿	7 ది	న	ము	✿	8 నా	డు
రిం	✿	9 చా	✿	వ్వ	✿	10 కొం	✿	✿
11 చు	ట్ట	రి	కం	✿	12 ప	ద	ని	13 స
✿	✿	క	✿	14 చా	✿	రు	✿	ము
15 వ	రి	✿	16 ని	ర్వా	ణం	✿	17 ఈ	ద్ర
రు	✿	18 వే	✿	కు	✿	19 కా	✿	యా
20 స	ర	స	మా	డు	✿	21 నం	ద	నం

జీవం..
క్షీరం..వృక్షం



ప్రకృతి జీవాన్ని విస్తరించేది వృక్షం. అందుకే వేల ఏళ్లుగా ప్రతి సంస్కృతిలో వేళ్లూనుకుపోయింది 'జీవ వృక్షం' అంశం. 'ప్రకృతికి ట్రీ ఆఫ్ లైఫ్' ఎలానో మనిషికి తల్లి పాలు అలా. అందుకే ఈ రెండు అంశాల్ని జోడించి 'బ్రెల్ఫీ' కల్చర్ మొదలైంది. పబ్లిక్‌లో చనుబాలిస్తూ వాటిని సెల్ఫీలు తీసి 'పిక్స్ ఆర్ట్' అనే ఓ ఇమేజ్ ఎడిటింగ్ యాప్ ద్వారా అందమైన పెయింటింగ్‌లుగా మారుస్తారు. అందులో 'జీవ వృక్షం' అంశాన్ని స్పష్టపరచి సామాజిక మాధ్యమాల్లో పెడుతున్నారు. తల్లి వేరు నుంచి పోషణ తీసుకుని బిడ్డ ఎలా మహా వృక్షంలా మారుతుందనే దృశ్యాన్ని ఆవిష్కరిస్తున్నారు. తల్లి పాల విలువను చెబుతూ విస్తరిస్తోన్న ఈ సరికొత్త ప్రచారాంశం సెల్ఫీలాంటిదే. బిడ్డలకు పబ్లిక్‌లో చనుబాలివ్వడం అనేది ఓ పెద్ద టాబూగా పాశ్చాత్య సమాజంలో చలామణీ అవుతోంది. కానీ ఇప్పటి నాగరికతలో మహిళలు ఉద్యోగాలు, వ్యాపారాలు, వ్యాపకాల్లో ఎక్కువగా బయటే గడపాల్సొస్తుంది. బాలింతగా ఉన్నా కూడా పబ్లిక్‌లో ఉండే సమయమే ఎక్కువగా ఉంటోంది. సమాజ వైఖరి వల్ల చంటి బిడ్డలకు నలుగురిలో పాలివ్వడాన్ని మానేస్తున్నారు. 'లిక్విడ్ గోల్డ్'గా పిల్లల ఆరోగ్యానికి ఎంతో కీలకమైన తిల్లపాల పోషణను అందించలేకపోతున్నారు. ఈ విషయంలో చైతన్యం తెచ్చేందుకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తుంటారు. బ్రెల్ఫీల ద్వారా అదే ప్రచారం చేస్తున్నారు.







దారం విరిస్తే...

పట్టు చీరెల్లో వాన విల్లుల్ని నేస్తారు మన నేతన్నలు. వీరి పనితనం గురించి తెలుసో లేదో గానీ కాస్త అటు ఇటుగా దారం పోగులతో నాలుగు గోడల మధ్య ఏడు రంగుల జలపాతాల్ని నిలబెట్టేశాడు మెక్సికోకు చెందిన కళాకారుడు గేబ్రియేల్ డాయె. పలు వంపుల్లో 3-డి లోతుల్ని తెచ్చి కలర్ డెప్త్‌లో కళ్లను పడవేస్తాడు. ఫ్లెక్సస్‌గా ప్రచారంలోకి తెచ్చిన ఈ కళలో మైళ్లకు మైళ్ల రంగుల దారాల్ని ఓ ప్రత్యేక శైలిలో వేలాడదీస్తారు. వీటి మధ్య నుంచి పడే వెలుతురు చిత్రాల్ని చేస్తుంది. కదలకుండా ఉండే ఆ కళా వస్తువులు మరో అనుభూతిని కలిగిస్తాయి. వాటిని చూస్తూ కదులుతుంటే వాటి దృశ్యమూ మారిపోతుంటుంది. రకరకాల ఆకృతులు, లోతుల్ని మార్చుకుంటుంది. ఫొటోల్లో కన్నా నేరుగా చూస్తే ఆ ప్రత్యేకత స్పష్టంగా తెలుస్తుంది. ఒక్కో నిర్మాణానికి 5, 6 రోజులు పడుతుంది. కొన్నింటి కోసం నెలల పాటు ఒక్కో దారాన్ని కలపాల్సి వచ్చింది. రోదసిలో కదిలిపోతున్న భావన, వెలుగు కిరణాలు స్తంభించిన కల్పన ఈ కళది. ఓహియోలోని టోలెడో మ్యూజియం 'ది గ్రేట్ గ్యాలరీ'లో ప్రస్తుతం ప్రదర్శిస్తున్నారు.





Check List

Book Number	KNSR02B152	Date	03/09/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared By	Mounika	Cutting By	Mouni
Scanned By	prashy	Pages	29